# ఆంధ్రప్రదేశ్ శాసన మండలి

## ప్రసంగం

## శ్రీ ఇ.ఎస్.ఎల్. నరసింహన్
ఆంధ్రప్రదేశ్ గవర్నర్

ఫాల్గుణ బహుళ 4, 1939

5 మార్చి, 2018

గౌరవ అధ్యక్షా,

స్పీకర్ మహాశయా,

గౌరవ శాసనమండలి సభ్యులారా !

1. 2018-19 బడ్జెట్ సమావేశాల సందర్భంగా రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ తర్వాత ఆంధ్రప్రదేశ్ శాసనమండలి ఉభయ సభల 5వ సంయుక్త సమావేశంలో ప్రసంగించడం నేను గొప్ప గౌరవంగా భావిస్తున్నాను.

2. రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ వల్ల అనేక సమస్యలు ఏర్పడ్డాయని, వాటిలో కొన్ని ఇప్పటి వరకు పరిష్కారం కాలేదని, ఫలితంగా రాష్ట్ర ప్రజలు తీవ్ర కష్టాలు పడుతున్నారని గౌరవ సభ్యులకు తెలుసు.

3. క్రొత్తగా ఏర్పడిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రాజధాని నగరం లేకుండా పోయింది. ప్రధాన ఆర్థిక కేంద్రాన్ని కోల్పోవడం జరిగింది. రెవెన్యూ లోటు, తక్కువ ఆదాయం, ఆస్తుల పంపిణీ, ఆర్ & డి సంస్థలు లేకపోవడంతో కలుపుకుని నూతన రాష్ట్రం ఎదుర్కొంటున్న ఇతర సమస్యలు ఈ కష్టాలను మరింత పెంచాయి. భౌగోళిక ప్రదేశం ఆధారంగా ఇరు రాష్ట్రాలకు ఆస్తులను పంచారు. జనాభా ప్రాతిపదికన అప్పులను పంచారు. ఆదాయవనరు భౌగోళిక ప్రదేశం ఆధారంగా ఆదాయాన్ని పంచారు. ఫలితంగా 58 శాతం జనాభాగల నూతన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అంచనావేసిన ఉమ్మడి రాష్ట్ర రాబడులలో 46 శాతాన్ని మాత్రమే పొందింది. విభజన సమయంలో ఉన్న విధంగా వినియోగ విధానం ప్రాతిపదికపై విద్యుత్ ఉత్పత్తిని కేటాయించడమయింది.

## ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం క్రింద వాగ్దానాలు మరియు కేంద్ర ప్రభుత్వ హామీలు:

4. 2014, ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం మరియు ఇచ్చిన హామీల ప్రకారం ప్రత్యేక కేటగిరీ హోదా, వనరుల వ్యత్యాసాన్ని సరిచేయడం, కేంద్ర ప్రభుత్వ నిధులతో పోలవరం ప్రాజెక్టును పూర్తి చేయడం, రైల్వే జోన్‌ను ఏర్పాటు చేయడం, గ్రీన్ ఫీల్డ్ క్రూడాయిల్ రిఫైనరీ మరియు పెట్రో కెమికల్ కాంప్లెక్సును ఏర్పాటు చేయడం,

అమరావతికి ఆర్థిక సహాయం, జాతీయ ప్రాముఖ్యతగల సంస్థలను ఏర్పాటు చేయడం, నెల్లూరులో దుగరాజుపట్నం పోర్టును ఏర్పాటు చేయడం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభలో సీట్లను పెంచడం, పన్ను విధింపు విషయాలలో తేడాలను పరిష్కరించడం, వైఎస్ఆర్ కడప జిల్లాలో స్టీల్ ప్లాంట్‌ను నిర్మించడం, వైజాగ్-చెన్నై పారిశ్రామిక కారిడార్‌ను ఏర్పాటు చేయడం, విశాఖపట్టణం మరియు విజయవాడ మెట్రోరైలు మార్గాలను నిర్మించడం, అమరావతికి ర్యాపిడ్ రైలు మరియు రోడ్డు అనుసంధానం, వెనుకబడిన జిల్లాలకు అభివృద్ధి సహాయం, 9వ షెడ్యూలు సంస్థలను విభజించడం, 10వ షెడ్యూలు సంస్థలను విభజించడం, గ్రేహౌండ్ శిక్షణా కేంద్రాన్ని ఏర్పాటు చేయడం వంటి వాగ్ధానాలను కేంద్ర ప్రభుత్వం నెరవేర్చాల్సి ఉంది.

5. పైన పేర్కొన్న అన్ని విషయాలను అమలు చేయించడానికి గత మూడు సంవత్సరాల తొమ్మిది నెలల కాలంలో నా ప్రభుత్వం కఠినమైన మరియు అలుపెరుగని కృషి చేసింది. అందువల్ల, ప్రత్యేక కేటగిరీ హోదాను ఇవ్వడంతోపాటు ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టంలో చేర్చిన అన్ని అంశాలను మరియు దీనికి సంబంధించి చేసిన హామీలను త్వరితగతిన అమలు చేయాలనే ప్రజల డిమాండ్‌ను పునరుద్ఘాటిస్తున్నాను.

6. గతంలో వర్ధమాన రాష్ట్రంగా ఉండి నూతనంగా ఏర్పడిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఇప్పుడు తలసరి ఆదాయంలో తీవ్ర తగ్గుదలను ఎదుర్కొంటున్నది. ఫలితంగా, ఇతర దక్షిణాది రాష్ట్రాలతో పోల్చితే రూ.35,000 లు తగ్గింది. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టంలో పొందుపర్చిన అన్ని అంశాలు, అప్పులు మరియు రాజ్యసభలో ఇచ్చిన హామీలను త్వరితగతిన అమలుపరచడం ద్వారా పోల్చితే సమాన అవకాశాల స్థాయి వచ్చే వరకు రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వ సహాయం కావలసి ఉంది. నా ప్రభుత్వం వాటిని సానుకూలంగా పరిష్కరింప చేసుకోవడానికి ఏ అవకాశాన్నీ వదిలిపెట్టదు.

## విజన్ మరియు నాయకత్వం - రాష్ట్ర భవిష్యత్ రూపకల్పన :

7. ఈ విభజన అనంతరం ఏర్పడిన అనేక సవాళ్లకు బెదరకుండా నా ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుగారి నాయకత్వం క్రింద ప్రతీ సంక్షోభాన్ని ఒక అవకాశంగా మలచుకొంది. ఇది ఆయన చురుకైన నాయకత్వం వల్లనే సాధ్యమయింది. సంతోష, సమ్మిళిత మరియు వినూత్న సొసైటీని నిర్మించడం మా విజన్. 2022 నాటికి మూడు ఉత్తమ రాష్ట్రాలలో ఒకటిగా, 2029 నాటికి దేశంలో ఉత్తమ రాష్ట్రంగా 2050 నాటికి విశ్వ కేంద్రంగా రూపొందాలని ఆకాంక్షిస్తున్నాం. భారతదేశం విషయంలో 8-9 శాతం వృద్ధి చెందగా కొన్ని రాష్ట్రాలు జాతీయ సగటు కంటే ఎక్కువగా వృద్ధి చెందాల్సిన అవసరం ఉంది. సూక్ష్మ స్థాయి నిర్వహణతో నిర్మాణాత్మక మరియు సామాజిక పరివర్తన ద్వారా మరియు సూక్ష్మ స్థాయి ప్రణాళిక ద్వారా 2029 వరకు 12 శాతం కాంపౌండ్ వార్షిక వృద్ధి రేటును మరియు 2029 నాటికి 0.90 అత్యున్నత స్థాయి మానవాభివృద్ధి సూచికను లక్ష్యంగా పెట్టుకున్నాం.

8. ఏడు మిషన్లు, ఐదు గ్రిడ్లు మరియు ఐదు ప్రచార పద్ధతుల అభివృద్ధి వ్యవస్థ ద్వారా అధిక వృద్ధి సాధించే ప్రక్రియలో ఉన్నాం. గ్రామీణ, పట్టణ మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడం, పేదల ప్రాథమిక అవసరాలను తీర్చడం, ఉద్యోగాలు, అభ్యున్నతి, సంతోష కల్పనకు ఆర్థిక మౌలిక సదుపాయాలు కల్పించడంపై ఈ వ్యవస్థ దృష్టిసారిస్తుంది. సమాజంలోని పేదలకు మరియు పరిమిత, దుర్భల వర్గాలకు స్థిరమైన సాధికారత కల్పించి వారిని రాష్ట్ర నిర్మాణ ప్రక్రియలో చురుకైన భాగస్వాములుగా చేయడానికి నా ప్రభుత్వం పనిచేస్తున్నది.

9. సమతుల్య ప్రాంతాభివృద్ధి జరిగేలా చూడడానికి ఉత్తర కోస్తా జిల్లాల విషయంలో విశాఖపట్టణం మరియు రాయలసీమ జిల్లాల విషయంలో చెన్నై, బెంగళూరు, హైదరాబాదు వంటి సమీప ప్రధాన నగరాల ప్రయోజనాలను తగురీతిగా ఉపయోగించుకుంటూ ఈ ప్రాంతాలలో ప్రధాన పరిశ్రమలను ఏర్పాటు చేయడం ద్వారా

రాష్ట్రంలోని అన్ని వెనుకబడిన జిల్లాల వృద్ధి మరియు అభివృద్ధికి నా ప్రభుత్వం ఒక వ్యూహాన్ని రూపొందించింది. ఈ వెనుకబడిన జిల్లాలలో వృద్ధిని పెంచి ఉపాధి కల్పించేందుకు భావనపాడు పోర్టు, దక్షిణ కొరియా కియా మోటార్స్, బిఇఎల్, అగ్రి-ప్రాసెసింగ్ పార్కులు, టూరిజం ప్రాజెక్టులు, అనంతపురం-అమరావతి ఎక్స్‌ప్రెస్ వే, విమానాశ్రయాల అభివృద్ధి, కేంద్ర విశ్వవిద్యాలయం, ఇంధన విశ్వవిద్యాలయం, జాతీయ కస్టమ్స్ అకాడమీ, ఎక్సైజ్, నార్కోటిక్స్ వంటి కొన్ని ప్రధాన ప్రాజెక్టులు ఉన్నాయి. 13వ షెడ్యూలులోని 11 సంస్థలకుగాను 7 సంస్థలను 2014, ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం క్రింద రాష్ట్రానికి హామీ ఇవ్వడమయింది. అవేవంటే; ఐఐటి, ఐఐఎం, ఐఐఎస్ఇఆర్, కేంద్రీయ విశ్వవిద్యాలయం, గిరిజన విశ్వవిద్యాలయం, ఐఐఐటి మరియు పెట్రోలియం విశ్వవిద్యాలయం. వీటిని రాష్ట్రంలో రాయలసీమలోని గుర్తించిన వెనుకబడిన జిల్లాలలో మరియు ఉత్తర కోస్తా ప్రాంతాలలో నెలకొల్పడం జరుగుతోంది.

**సుస్థిర రెండంకెల ఆర్థికాభివృద్ధి మరియు సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు :**

10. ఇప్పటి వరకు చేసిన అభివృద్ధి ప్రయాణం సులువుగా జరిగింది కాదని గౌరవ సభ్యులు గుర్తించుకోవాలి. ఇది మన ధృఢ సంకల్పం, ఆత్మ-గౌరవం, ఆత్మ విశ్వాసం వల్ల మాత్రమే సాధ్యమయింది. చురుకైన నాయకత్వం మరియు రాష్ట్ర ప్రజల సహాయ సహకారాల వల్ల కొన్ని రంగాలలో రాష్ట్రం మార్గదర్శిగా రూపొందింది.

11. ఇటీవల కాలంలో ఆంధ్రప్రదేశ్ వృద్ధి సాఫల్యత ఒక విజయగాథగా నిలిచింది. నా ప్రభుత్వం మూడు సంవత్సరాల కాలానికి (ప్రస్తుత సంవత్సరపు అర్థ సంవత్సరం వృద్ధి 11.37 శాతంలో కలుపుకుని) సగటున 11.31 శాతం వృద్ధి రేటును సాధించింది. ఇదే కాలానికి దేశ వృద్ధి రేటు 6.97 శాతంగా ఉంది.

12. గత సంవత్సరం (-) 30 శాతం మరియు ఈ సంవత్సరం (-) 13.4 శాతం లోటు వర్షపాతం ఉన్నప్పటికీ ఆర్థిక వ్యవస్థలో ముఖ్యంగా వ్యవసాయ రంగంలో గణనీయమైన వృద్ధిని సాధించింది. సామర్థ్యం పెంపుదల, భూగర్భ జల వనరుల

సంరక్షణ, ఉత్తమ నిర్వహణ పద్ధతులు, సాగునీటి సామర్థ్యాన్ని పెంచడం, సాంకేతికతను అనుసరించడంపై దృష్టిసారించి వ్యవసాయ, అనుబంధ రంగాలకు ప్రాధాన్యత ఇవ్వడం రాష్ట్రాన్ని అనావృష్టిరహిత రాష్ట్రంగా చేయడానికి దోహదపడింది.

13. దేశంలో అతి తక్కువ వర్షపాతం నమోదైన జిల్లాలలో 2వ స్థానంలో నిలిచిన అనంతపురము జిల్లా గత 17 సంవత్సరాలలో 13 సంవత్సరాలు అనావృష్టి పరిస్థితులను చవిచూసింది. ఇప్పుడు కొన్ని కోస్తా జిల్లాలను అధిగమిస్తూ భూగర్భజలం బాగా రీఛార్జి అయిన జిల్లాలలో ఒకటిగా నిలిచింది. నీటి వనరుల సమర్ధ నిర్వహణ ద్వారా అనావృష్టి పరిస్థితులను అధిగమించేందుకు నా ప్రభుత్వం చేపట్టిన చర్యలు మరియు దీర్ఘకాలిక వ్యూహాలు మంచి ఫలితాలను ఇస్తున్నాయి. అధిక వ్యవసాయ ఆదాయాలను అందిస్తున్నాయి.

14. స్థిర రెండంకెల సమ్మిళిత ఆర్థికాభివృద్ధిని సాధించి ఉపాధికల్పన, మౌలిక సదుపాయాల అభివృద్ధికి తోడ్పడేందుకు వీలుగా నా ప్రభుత్వం 'అధిక ప్రభావ ప్రాధాన్యత ప్రాజెక్టుల'ను గుర్తించి వ్యూహాత్మక ప్రణాళిక, సమస్యల పరిష్కారం, పర్యవేక్షణకు, చీఫ్ మినిస్టరు డెలివరి యూనిట్‌ను (సిఎం-డియు)ను రూపొందించింది. వీటిలో కొన్ని ప్రాజెక్టులు జక్కంపూడి ఫుట్ వేర్ సిటీ వంటి వాక్-టు-వర్క్ భావనలో ఎకనామిక్ నగరాలు, వైజాగ్‌లో కన్వెన్షన్ సిటీ, స్పోర్ట్స్ సిటీ, కర్నూలులో డిఫెన్స్ సిటీ, అనంతపురములో అప్పరల్ సిటీ, చిత్తూరు, తూర్పుగోదావరిలో ఫుడ్ ప్రాసెసింగ్ సిటీ, రెండు పారిశ్రామిక కారిడార్లు అంటే వైజాగ్-చెన్నై పారిశ్రామిక కారిడార్, చెన్నై-బెంగళూరు పారిశ్రామిక కారిడార్, ఎంఒయుల మార్పిడి పర్యవేక్షణ, పర్యాటక మౌలిక సదుపాయాలు, అమరావతి-అనంతపురము హైవే, బీచ్ కారిడార్ భావనపాడు పోర్ట్, భోగాపురం పోర్ట్, ఓర్వకలు విమానాశ్రయం, విజయవాడ విమానాశ్రయం విస్తరణ, అమరావతి రాజధాని నగర అభివృద్ధి, 500 ఆంధ్రాలో తయారీ ఉత్పత్తులు, "బ్రాండ్ అమరావతి" ఆవిష్కరణ, మార్కెట్ యార్డులను ఆధునీకరించడం సూక్ష్మ సేద్యం క్రింద విస్తీర్ణాన్ని పెంచడం 2014, ఆంధ్రప్రదేశ్ పునర్ వ్యవస్థీకరణ చట్టంలోని 13వ షెడ్యూలులోగల సంస్థలు.

15. గౌరవ సభ్యులారా! ప్రభుత్వాన్ని ప్రజల ముంగిట్లోకి తీసుకువెళుతూ, వారి ఇబ్బందులను పరిష్కరిస్తూ అభివృద్ధి ప్రక్రియలో వారిని చురుకైన భాగస్వాములుగా మార్చేందుకు నా ప్రభుత్వం క్రమం తప్పకుండా జన్మభూమి-మాఊరు మరియు నవ నిర్మాణ దీక్ష వంటి పౌర ప్రమేయ కార్యక్రమాలను నిర్వహిస్తున్నది. ఇటీవల జరిగిన 5వ విడత జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో క్రీడలు మరియు సాంస్కృతిక కార్యక్రమాలతో పాటుగా 10 అంశాలపై చర్చించేందుకు ఒక కోటి మందికి పైగా ప్రజలు పాల్గొనడం జరిగింది.

**వ్యవసాయం - బొట్టు బొట్టుకు పంట వృద్ధి :**

16. పరపతి మరియు ఉత్పాదకాలను ప్రభుత్వం రైతులకు సకాలంలో అందుబాటులో ఉంచిన ఫలితంగా, ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొదటి ఆరు మాసాల్లో వ్యవసాయం మరియు అనుబంధ రంగాలు 25.60 శాతం ప్రోత్సాహకరమైన వృద్ధిని కనబరిచాయి. వ్యవసాయం (17.44 శాతం), మత్స్య పరిశ్రమలు (42.73 శాతం), పశుగణం (13.68 శాతం) మరియు ఉద్యానవనాలు (18.62 శాతం) వంటి ఉప రంగాలు వ్యవసాయ రంగంలోని ప్రధాన వృద్ధి అంశాలుగా ఉన్నాయి.

17. భూసార పటిష్టత కార్డులను పంపిణీ చేయడంలో వరుసగా రెండవ సంవత్సరం కూడా ఆంధ్రప్రదేశ్ మొట్టమొదటి రాష్ట్రంగా ఉంది. సిఫార్సులతోపాటు గత మూడు సంవత్సరాలలో 54.27 లక్షల భూసార పటిష్టత కార్డులను పంపిణీ చేయడం జరిగింది. ఫలితంగా 2016, ఖరీఫ్‌తో పోల్చినపుడు 2017, ఖరీఫ్‌లో 1.57 లక్షల మెట్రిక్ టన్నుల మేరకు ఎరువుల వినియోగం తగ్గింది. నా ప్రభుత్వం ప్రస్తుతం బిల్ మరియు మిలిండా గేట్స్ ఫౌండేషన్ (బిఎంజిఎఫ్) తో కలిసి పనిచేస్తున్నది. ఈ ఫౌండేషన్ డిజిటల్ భూసార మ్యాపింగ్‌కు సంబంధించిన సాంకేతిక మరియు సిబ్బందిపరమైన సహాయాన్ని అందిస్తుంది. సూక్ష్మ పోషకాల లోపాన్ని అరికట్టేందుకు నా ప్రభుత్వం 12.37 లక్షల హెక్టార్ల విస్తీర్ణాన్ని వర్తింపుచేసింది. నూటికి నూరు శాతం సబ్సిడీపై సూక్ష్మ పోషకాలను

సరఫరా చేయడానికి కేవలం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మాత్రమే ప్రత్యేకంగా బడ్జెటును కేటాయించింది. రూ.157 కోట్ల మొత్తాన్ని ఖర్చుచేస్తూ గత మూడు సంవత్సరాలలో 1.21 లక్షల మెట్రిక్ టన్నుల సూక్ష్మ పోషకాలను పంపిణీ చేయడం జరిగింది. కాగా ఈ సంవత్సరంలో ఇప్పటివరకు రూ.98.60 కోట్ల ఖర్చుతో దాదాపు ఒక లక్ష (1) మెట్రిక్ టన్నులను పంపిణీ చేయడం జరిగింది. గత మూడు సంవత్సరాలలో 26.53 లక్షల క్వింటాళ్ల నాణ్యమైన విత్తనాలను పంపిణీ చేయడం జరిగింది. ఈ సంవత్సరం 10.41 లక్షల క్వింటాళ్లను పంపిణీ చేయడం జరిగింది. కాగా, గత మూడు సంవత్సరాలలో 20.40 లక్షల మంది రైతులకు ఉత్పాదక సబ్సిడీగా రూ. 1547 కోట్లను ఇవ్వడం జరిగింది. ఈ సంవత్సరంలో ఇప్పటి వరకు 15.5 లక్షల మంది రైతులను వర్తింపులోకి తీసుకురావడమయింది. వ్యవసాయంలో ఉత్తమ అభ్యసనాలపై అవగాహన పెంచేందుకు చంద్రన్న రైతు క్షేత్రాలు అనే కార్యక్రమం క్రింద గత మూడు సంవత్సరాలలో నా ప్రభుత్వం దాదాపు 11633 ప్రదర్శనలను ఏర్పాటు చేసింది. ఉత్పాదకతను పెంచడానికి చేపట్టిన సుస్థిర చర్యల ఫలితంగా 2016-17లో 149.16 లక్షల మెట్రిక్ టన్నులుగా ఉన్న ఆహార ధాన్యాల ఉత్పత్తి 2017-18 లో 157.59 లక్షల మెట్రిక్ టన్నులకు పెరుగుతుందని ఆశించడమయింది.

18. వ్యవసాయంలో సాంకేతిక పరిజ్ఞాన-ఆధారిత పరివర్తనలో నా ప్రభుత్వం అగ్రగామిగా ఉంది మరియు వ్యవసాయ రంగంలో 'ఐటి' వినియోగాన్ని గణనీయంగా ప్రోత్సహిస్తున్నది. 2017, నవంబరులో విశాఖపట్టణంలో జరిగిన 2017, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ సాంకేతిక సదస్సు అనే ఒక అంతర్జాతీయ ఈవెంట్ రాష్ట్రంలోని చిన్న మరియు సన్నకారు రైతుల సహాయార్థం వ్యవసాయ రంగంలోని అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాలలో అంతర్జాతీయ నాయకులను ఒకచోటుకు చేర్చడం కోసం వేదికను రూపొందించింది. 5 లక్షల మంది రైతులకు చేరుకునేందుకు అన్ని మండలాలు మరియు జిల్లాలకు వర్తింపజేస్తూ దాదాపు 1600 గ్రామాలలోని 5 లక్షల హెక్టార్లకు వర్తింపజేసే లక్ష్యంతో 'జీరో బడ్జెట్ సహజసిద్ధ సేద్యం' అనే కార్యక్రమం రైతుల కోసం ఒక సమగ్ర మరియు దీర్ఘకాలిక సంక్షేమ కార్యక్రమంగా రూపొందుతుంది. కర్నూలు

జిల్లాలోని తంగదంచ వ్యవసాయ క్షేత్రంలో 650 ఎకరాలలో మెగా విత్తన పార్క్‌ను నిర్మించడం కోసం నా ప్రభుత్వం ఐఓవా విశ్వవిద్యాలయంతో ఒక అవగాహనా ఒప్పందం కుదుర్చుకోవడమే కాకుండా ఆ మేరకు రూ.670 కోట్ల మొత్తాన్ని కేటాయించింది. ఇందువల్ల రాష్ట్రంలోని ప్రతి రైతుకు తక్కువ ఖర్చుతో నాణ్యమైన విత్తనాలను లభ్యంగా ఉంచడానికి వీలవుతుంది.

19. బయోమెట్రిక్ విధానాన్ని ఉపయోగిస్తూ విత్తన సబ్సిడీని సరఫరా చేయడం, ఇ-క్రాప్ బుకింగ్, 'ప్లాన్‌టిక్స్', 'పిమ్స్' అప్లికేషన్ల ద్వారా చీడ, పీడల నిర్వహణ, నీటి వనరులు రెయిన్‌గన్ల సెన్సార్లు మరియు జియోట్యాగింగ్ ద్వారా నేల తడి విశ్లేషణ, పంట బీమా చెల్లింపులను వేగంగా పరిష్కరించేందుకు, అగ్రీస్ నెట్ పోర్టల్‌లో పథకాల సమాచారాన్ని తాజా పరిచేందుకు ఉపకరించే పంట కోత ప్రయోగాల డేటాను రికార్డు చేయడం కోసం ఒక ప్రత్యేక మొబైల్ అప్లికేషన్‌ను అభివృద్ధి చేయడం వంటివి వ్యవసాయంలో చేపట్టిన కొన్ని వినూత్న ఐటి కార్యక్రమాలుగా ఉన్నాయి.

20. పంట రుణాలు మరియు వ్యవసాయ ప్రయోజనాల కోసం వినియోగించుకున్న వ్యవసాయ బంగారు రుణాలతో కలిపి కుటుంబానికి రూ.1.50 లక్షలకు మించకుండా మాఫీ చేయాలని నిర్ణయిస్తూ ప్రతికూల పర్యావరణ పరిస్థితుల కారణంగా ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న రైతులకు సహాయం అందించేందుకు దాదాపు రూ.24000 కోట్ల వ్యయంతో వ్యవసాయ రుణ విముక్తి పథకాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమలుచేస్తున్నది. వ్యవసాయ రుణ విముక్తి పథకంలో, ఇప్పటి వరకు 117.6 లక్షల ఖాతాలకు రూ.13976 కోట్లను సర్దుబాటు చేయడమయింది. ఉద్యానవన రుణ విముక్తి పథకం కోసం ఇప్పటి వరకు 2.24 లక్షల మంది రైతుల రుణ ఖాతాల పేరిట రూ.384.47 కోట్ల మొత్తాన్ని విడుదల చేయడమయింది. రుణ అర్హత కార్డులను మరియు సేద్యపు ధృవ పత్రాలను జారీ చేయడం ద్వారా సంస్థాగత పరపతికి వీలుకల్పించడం కోసం కౌలు రైతులపై ప్రత్యేక దృష్టి సారించడమయింది. కాగా, 2014-15 లో కౌలు రైతులకు మొత్తం రూ.272.49 కోట్ల రుణాలను మంజూరు చేయడమయింది. 2017-18 లో ఈ మొత్తం రూ.2326.88 కోట్లకు పెరిగింది. ఇది 3 సంవత్సరాల కాలంలో 8 రెట్ల పెరుగుదలగా ఉంది.

21. వ్యవసాయ రంగంలో ఉద్యానవన రంగం ముందుంటూ ఆంధ్రప్రదేశ్‌ను ప్రధాన ఉద్యానవన హబ్‌గా తీర్చిదిద్దేందుకు 18.62 శాతం చొప్పున వృద్ధి సాధిస్తున్నది. ఉద్యానవన పంటల క్రింద ఉన్న విస్తీర్ణాన్ని ప్రస్తుతం ఉన్న 41.08 లక్షల ఎకరాల నుండి 100 లక్షల ఎకరాలకు పెంచాలని మేము యోచిస్తున్నాం. 6.25 లక్షల మంది రైతులకు ప్రయోజనం కల్పిస్తూ 2060 లక్షల హెక్టార్ల వర్తింపుతో సూక్ష్మ సేద్యాన్ని వర్తింపచేయడంలో దేశంలోనే ఆంధ్రప్రదేశ్ 2వ స్థానంలో ఉంది. రూ.128.5 కోట్ల పెట్టుబడితో ఆంధ్రప్రదేశ్‌లో తయారీ యూనిట్లను నెలకొల్పడం కోసం 13 మైక్రో ఇరిగేషన్ కంపెనీలతో అవగాహనా ఒప్పందాలను కుదుర్చుకోవడం జరిగింది. ఫార్వార్డు మరియు బ్యాక్‌వార్డు అనుసంధానాలను ఏర్పాటు చేసేందుకు వ్యవసాయ మరియు అనుబంధ రంగాల కోసం 1000 రైతు ఉత్పత్తి వ్యవస్థల క్రింద వచ్చే మూడేళ్లలో పది లక్షల మంది రైతులకు వర్తింపచేయడమే నా ప్రభుత్వ లక్ష్యంగా ఉంది.

22. పశుగణ రంగం నుండి 'జివిఎ' వాటా 2017-18లో రూ.75,000 కోట్లుగా ఉండాలని లక్ష్యంగా నిర్ణయించడమయింది. ప్రతి కుటుంబానికి నెలకు రూ.10,000/-ల ఆదాయం వచ్చేలా చూసేందుకు పశుగణ రంగం క్రింద పాలు, మాంసం, గుడ్ల ఉత్పత్తిలో మెరుగుదలపై మేము దృష్టిసారిస్తున్నాం. దేశంలోని ప్రతి ఐదవ గుడ్డు ఆంధ్రప్రదేశ్ నుండి వస్తున్నది. 2014-15లో 1309 కోట్లుగా ఉన్న గుడ్ల ఉత్పత్తి 2016-17లో 1583 కోట్లకు మరియు 2017-18లో ఇప్పటివరకు 1342 కోట్లకు పెరిగింది. 2014-15లో 5.28 ఎల్ఎంటిలుగా ఉన్న మాంసం ఉత్పత్తి 2016-17లో 6.33 ఎల్ఎంటిలకు పెరిగి రాష్ట్రం 4వ స్థానంలో ఉంది. 2014-15లో 96.5 ఎల్ఎంటిలుగా ఉన్న పాల ఉత్పత్తి 2016-17లో 122 ఎల్ఎంటిలకు పెరిగి రాష్ట్రం 5వ స్థానంలో ఉంది.

23. "ఊరూరా పశుగ్రాస క్షేత్రాలు" అనే కార్యక్రమాన్ని ప్రోత్సహించడం ద్వారా గ్రామ స్థాయిలో స్వయం సమృద్ధిని సాధించేందుకు బహుశా దేశంలోనే మొట్టమొదటిసారిగా ఒక విశిష్ట కార్యక్రమాన్ని నా ప్రభుత్వం ప్రారంభించింది.

ఇందుకోసం మన రాష్ట్రం 10వ 2017-గ్లోబల్ లీడర్ షిప్ అవార్డును పొందింది. ఇప్పటికే చిత్తూరు, అనంతపురం మరియు కడపలలో 3 పశుగ్రాస గోదాములను నెలకొల్పడమయింది. 76140 హెక్టార్లకు వర్తింపు చేస్తూ 27805 మెట్రిక్ టన్నుల గడ్డిని ఉత్పత్తి చేసి రైతులకు పంపిణీ చేయడమయింది.

24. మత్స్య పరిశ్రమల రంగంలో వృద్ధి అద్భుతంగా ఉంది. ఈ రంగం 'జిఎస్‌డిపి' కి 6.4 శాతం సమకూరుస్తూ, దాదాపు 14.5 లక్షల మంది ప్రజలకు ఉపాధి కల్పించడమే కాకుండా 2016-17లో సముద్ర ఆహార ఎగుమతి ద్వారా రూ.17,000 కోట్లను సమకూర్చింది. దేశంలో పెంచిన రొయ్యలలో 70 శాతానికి పైగా ఉత్పత్తి చేయడం ద్వారా మొత్తం చేపలు మరియు రొయ్యల ఉత్పత్తిలో ఆంధ్రప్రదేశ్ మొదటి స్థానంలో ఉంది. రాష్ట్రంలో, 2014-15లో రూ.22,707 కోట్ల విలువతో చేపల ఉత్పత్తులు 19.78 లక్షల టన్నులు ఉండగా, 2016-17లో 'జివిఎ' తో 27.66 లక్షల టన్నులకు పెరగడమయింది. దీనిని రూ.43,538 కోట్లుగా విలువ కట్టడమయింది. ప్రాసెసింగ్ సామర్థ్యం మరియు ఎగుమతులలో పెట్టుబడి పెట్టడం ద్వారా 'ఆక్వాకల్చర్ హబ్' గా రూపొందాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం భావిస్తున్నది.

25. పంట కోత అనంతర నష్టాలను తగ్గించి ఉత్పత్తికి విలువ చేకూర్చేందుకు కోల్డ్ చైన్ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయడమవుతున్నది. రైతులు తమ ఉత్పత్తులకు తగిన విలువ పొందేందుకు సహకరించడానికి మార్కెట్ యార్డులు, రైతు బజార్లను ఆధునీకరించడమవుతున్నది. ఇ-మార్కెట్స్ ప్లాట్ ఫామ్ ఇ-నామ్‌తో టోకు మార్కెట్లను ఏకీకృతం చేసే కార్యక్రమం వేగంగా జరుగుతున్నది.

26. రాష్ట్రాన్ని 'హరిత - ఆంధ్రప్రదేశ్' గా తీర్చిదిద్దడం కోసం 2029 నాటికి 50 శాతం పచ్చదనాన్ని వర్తింప చేయాలని నా ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నది. అవగాహన కల్పించి, వినోద ప్రాంతాలను ఏర్పాటు చేయడానికి మేము నగర వనం మరియు పల్లె వనం లను ఏర్పాటు చేయడం జరిగింది. 2017, భారత రాష్ట్ర అటవీ నివేదిక ప్రకారం దేశంలో పెరిగిన మొత్తం 6,778 చ.కి.మీ.ల అటవీ విస్తీర్ణానికిగాను ఆంధ్రప్రదేశ్‌లో అన్ని రాష్ట్రాల కంటే అత్యధికంగా 2141 చ.కి.మీ.ల విస్తీర్ణం పెరిగినట్లుగా లెక్కగట్టడమయింది.

## నీటి నిర్వహణ - పవిత్ర సంగమం మరియు మహా సంగమం :

27. మన రాష్ట్రం దిగువ పరీవాహక రాష్ట్రంగానూ మరియు మన రాష్ట్రంలోని అత్యధిక జనాభా తమ జీవనోపాధి కోసం ప్రాథమిక రంగంపై ఆధారపడి ఉన్నందుననూ ఆంధ్రప్రదేశ్‌కు నీటి సంరక్షణ మరియు నిర్వహణ అత్యావశ్యకమై ఉన్నాయి. నదులను అనుసంధానించడంతో కలుపుకొని 29 ప్రాధాన్యతా ప్రాజెక్టులను పూర్తి చేయాలనే లక్ష్యంతో విలువైన వనరులను పూర్తిగా వినియోగించుకునేటట్లు చూడటానికి చెరువులు, జలాశయాలను పునరుద్ధరించడం, సెలయేర్లను, సూక్ష్మ వ్యవసాయాన్ని అభివృద్ధి చేయడంపై రాష్ట్రం ప్రత్యేక శ్రద్ధ పెట్టింది. నీరు చెట్టు కార్యక్రమం క్రింద నా ప్రభుత్వం నీటి సంరక్షణ చర్యలను చేపట్టడంలో రాష్ట్రం అంతటా భూగర్భ జల మట్టం గణనీయంగా దాదాపు 4.5 మీటర్లు పెరిగినట్లు గమనించడమయింది. ఫలితంగా, సాగునీటి సామర్థ్యం పెరగడమే కాకుండా, త్రాగునీటి లభ్యత మెరుగుపడింది.

28. 2016, మార్చి నాటికి ఒక సంవత్సర రికార్డు సమయంలో పట్టిసీమ పథకాన్ని ప్రారంభించడంతో గోదావరి మరియు కృష్ణా నదులను అనుసంధానించాలన్న దీర్ఘకాల కల సాకారమయ్యింది. ఇందువల్ల, గోదావరి బేసిన్ నుండి ఈ సంవత్సరం 106 'టిఎంసి'ల నీటిని ఇతర బేసిన్‌లకు తరలించడమయింది. 2017లో గోదావరి డెల్టా వ్యవస్థలోని నీటి వనరుల పూర్తి మరియు సమర్థ వినియోగానికి సంబంధించి అవార్డు ఇవ్వడం ద్వారా భారత ప్రభుత్వ, కేంద్ర సాగునీరు, విద్యుత్తు మండలి నా ప్రభుత్వం సాధించిన విజయాన్ని గుర్తించింది.

29. ఒక సంవత్సరంలో పూర్తి చేయాలని ప్రతిపాదించిన 29 ప్రాధాన్యతా ప్రాజెక్టులకు గాను 8 కొనసాగుతున్న ప్రాజెక్టులను ప్రారంభించడమయింది. అవి, పురుషోత్తపట్నం ఎత్తిపోతల సాగునీటి పథకం, శారదా నదిపై ఆనకట్ట, ముచ్చుమర్రి ఎత్తిపోతల సాగునీటి పథకం, కండలేరు ఎడమ కాలువ ఎత్తిపోతల పథకం, గండికోట-సిబిఆర్ లిఫ్టులు, సిద్ధాపురం ఎత్తిపోతల సాగునీటి పథకం, ఎర్రకాలువ ఆధునీకరణ మరియు పశ్చిమ

గోదావరి జిల్లాలో పోగొండ రిజర్వాయర్‌ను ఏర్పాటు చేయడం. ఐదు ప్రాజెక్టులు ప్రారంభించడానికి సిద్ధంగా ఉన్నాయి. అవి, కృష్ణా నదిపై పెదపాలెం ఎత్తిపోతల సాగునీటి పథకం, చినసాన ఎత్తిపోతల సాగునీటి పథకం, అవుకు టన్నెల్, గోరకల్లు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్, పులికనుమ ఎత్తిపోతల సాగునీటి పథకం. 15 ఇతర ప్రాజెక్టులు పూర్తి అవ్వడానికి సంబంధించిన వివిధ దశలలో ఉన్నాయి. వీటన్నింటినీ 2018, జూన్ చివరి నాటికి సిద్ధం చేయడం జరుగుతుంది.

30. గత మూడు సంవత్సరాలలో రూ.48,474 కోట్లు ఖర్చు చేస్తూ మొత్తం 13.61 లక్షల ఎకరాల ఆయకట్టును కల్పించడమయింది.

31. ఆంధ్రప్రదేశ్ జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టు పురోగతిని ప్రభుత్వం నిశితంగా మరియు నిరంతరంగా పర్యవేక్షిస్తున్నది. ఇందు నిమిత్తం ప్రాజెక్టును సత్వరమే పూర్తి చేసేందుకు ప్రత్యేక పనులను ప్రసిద్ధి చెందిన అంతర్జాతీయ ఏజెన్సీలకు అప్పగించడమయింది. 2019 ప్రారంభం నాటికి గ్రావిటీ ద్వారా పోలవరం కుడి, ఎడమ ప్రధాన కాలువలలోకి నీరు పొందడం కోసం రికార్డు సమయంలో ప్రాజెక్టును పూర్తి చేసేందుకు ప్రభుత్వం అన్ని అడ్డంకులను అధిగమించాలనే కృతనిశ్చయంతో ఉంది.

32. ప్రస్తుతమున్న కాలువ వ్యవస్థల నీటి వినియోగ సమర్థతను మెరుగు పరచడానికి గోదావరి, కృష్ణా, పెన్నా డెల్టాలు, నాగార్జున సాగర్ కాలువ వ్యవస్థ మరియు ఏలేరు కాలువ వ్యవస్థ ఆధునీకరణ పురోగతిలో ఉంది. పురుషోత్తపట్నం ఎత్తిపోతల సాగునీటి పథకాన్ని ప్రారంభించడం, విశాఖపట్టణం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలలోని అనావృష్టి పీడిత ప్రాంతాలకు గోదావరి నుండి 63.33 టిఎంసిల మిగులు జలాలను మళ్లించడం కోసం ఉద్దేశించిన ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్టు మరియు సోమశిల హైలెవెల్ కెనాల్ నీటి అవసరాలను గణనీయంగా నెరవేర్చుతాయని ఆశించడమయింది. గోదావరి-పెన్నా, వంశధార-నాగావళి, నాగావళి-సువర్ణముఖి, వేగవతి-చంపావతి నదుల అనుసంధానం గోదావరి-కృష్ణానది అనుసంధానమైన పవిత్ర సంగమంతో కలిసి పవిత్రమైన 5 నదుల అనుసంధానంతో మహాసంగమంగా రూపొందుతుంది.

33. దీనికి అదనంగా రాష్ట్రానికి చెందిన అనేక ఇతర ప్రాజెక్టులు కార్యరూపంలో ఉన్నాయి. ఇందులో ఇచ్ఛాపురం హైలెవెల్ కెనాల్‌కు హీర మండలం రిజర్వాయరు, నాగావళి-సువర్ణముఖి, వేగవతి-చంపావతి నదుల అనుసంధానం, జీడిపల్లి రిజర్వాయరు నుండి కాలువ మార్గంలోని ఫీడ్ భైరవానితిప్ప ప్రాజెక్టుకు మరియు ఫీడింగ్ చెరువులకు నీటిని ఎత్తిపోయడం, జీడిపల్లి-ఎగువ పెన్నా ప్రాజెక్టు ఎత్తిపోతల సాగునీటి పథకం, మూలపల్లి మరియు ఇతర 4 చెరువులకు నీటి సరఫరా, కర్నూలు జిల్లాలోని పశ్చిమ మండలాలకు నీటి సరఫరా, కృష్ణా నదిపై కొత్త బ్యారేజీల నిర్మాణం, గోదావరి-పెన్నా అనుసంధానం, పెన్నా నదికి కొమ్మమూర్ కాలువను అనుసంధానించడం, చింతలపూడి ఎత్తిపోతల (పశ్చిమ గోదావరి-కృష్ణా) మరియు కర్నూలు జిల్లాలో వేదవతి, గుండ్రేవుల అనే రెండు ప్రాజెక్టులు ఇందులో చేరి ఉన్నాయి.

34. ప్రధాన మంత్రి కృషి సంచాయి యోజన (పిఎంకెఎస్‌వై) వాటర్ షెడ్స్ కార్యక్రమం క్రింద ఇప్పటి వరకు రూ.1501 కోట్ల మొత్తాన్ని ఖర్చు చేస్తూ 9.11 లక్షల హెక్టార్ల విస్తీర్ణానికి నీటిని అందించడమయింది. ఈ పథకం క్రింద, 1.51 లక్షల మంది రైతులకు ప్రయోజనం కల్పిస్తూ 2014-15 నుండి 1.83 లక్షల హెక్టర్ల అదనపు విస్తీర్ణాన్ని సాగు క్రిందకు తేవడమయింది. ఇందులో ఈ సంవత్సరం 62,964 హెక్టార్ల ఆయకట్టును కల్పించడమయింది. పై చర్యలకు అదనంగా, ఇప్పటి వరకు 4.85 లక్షల సాగు కుంటలను పూర్తి చేయడం ద్వారా స్వస్థానంలోనే నీటి సంరక్షణ కోసం చర్యలు రూపొందించడమయింది. మరో 1.22 లక్షలు పురోగతిలో ఉన్నాయి. నా ప్రభుత్వం 116 రోజుల పాటు సాగే జల సంరక్షణ ఉద్యమాన్ని 2018 ఫిబ్రవరి 12వ తేదీన ప్రారంభించినది.

## సంక్షేమం :

35. మనం వృద్ధిపై దృష్టి సారిస్తూనే, దీర్ఘకాలంలో వృద్ధి అర్థవంతంగా మరియు సుస్థిరంగా ఉండాలని, సమ్మిళితమైనదిగా, అన్ని వర్గాల వారు ప్రత్యేకంగా వివిధ సాంఘిక, చారిత్రక మరియు నిర్మాణాత్మక కారణాల వల్ల వనరులు మరియు

అవకాశాలు నిరాకరించబడిన వర్గాలు, అంటే సామాజిక బహిష్కరణ మరియు వనరుల అందుబాటు కొరవడటం వల్ల షెడ్యూల్డు కులాలు, భౌగోళికంగా దూరంగా ఉండటం వల్ల షెడ్యూలు తెగలు, వారి సంప్రదాయ మరియు నైపుణ్య ఆధారిత వృత్తులకు సంబంధించి పోషణ క్షీణించడం వల్ల వెనుకబడిన తరగతులు, సాంఘిక-ఆర్థిక-విద్యా సంబంధ వెనుకబాటుతనం వల్ల మైనారిటీలు, వారి సాపేక్ష పేదరికం వల్ల కాపులు, సమగ్ర అవకాశాల సంక్లిష్టత వల్ల బ్రాహ్మణులు మరియు ఇబిసిల లోని పేదవారూ ప్రయోజనం పొందాలనే విషయం మనకు తెలుసు.

36. తగినన్ని వనరుల కేటాయింపు, విద్య ద్వారా సాధికారత, సుస్థిర జీవనోపాధులను అందించడం మరియు చివరిగా సమాజం యొక్క నిర్దిష్ట అవసరాలను, వారి ఆకాంక్షలను నెరవేర్చడానికి తగినట్టి సంక్షేమ చర్యలు అమలు పరచేటట్లు చూసే బహుళ కీలక అంశాలపై ఆధారపడినట్టి సుస్పష్టమైన వ్యూహాన్ని ప్రభుత్వం అమలు చేస్తున్నది.

37. ఈ దిశలో ఒక ముందడుగు చర్యగా ప్రభుత్వం వెనుకబడిన తరగతుల జాబితాలో కాపు/తెలగ/బలిజ/ఒంటరి కమ్యూనిటీలను చేర్చి, విద్య మరియు ఉపాధి అవకాశాలలో (5) శాతం రిజర్వేషను కల్పించడానికి, అంతేకాకుండా షెడ్యూల్డు తెగల జాబితాలో వాల్మీకి/బోయ కమ్యూనిటీలను చేర్చడానికి సిఫారసు చేసింది. ఇతర అంశాలతోపాటు షెడ్యూల్డు కులాలలోని కమ్యూనిటీలకు చెందిన కొన్ని అంశాలను పరిశీలించడానికి ఏక సభ్య సంఘాన్ని నియమించింది.

38. తగినన్ని వనరుల కేటాయింపు జరిగేటట్లు చూడడానికి, ప్రభుత్వం గత నాలుగు సంవత్సరాలలో షెడ్యూల్డు కులాల అంశం మరియు షెడ్యూల్డు తెగల అంశం క్రింద కేటాయింపులను గణనీయంగా పెంచింది. 2015-16 సంవత్సరంలో వెనుకబడిన తరగతుల ఉప-ప్రణాళికను ప్రవేశపెట్టింది. 2015-16 లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాపు సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్, 2015-16 లో ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ

కార్పొరేషన్, 2017-18లో ఆంధ్రప్రదేశ్ అత్యంత వెనుకబడిన తరగతుల వారి సంక్షేమ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసింది. 2017-18 సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ ఎస్‌సి సహకార ఆర్థిక కార్పొరేషన్ ఇంతకు ముందెన్నడూ లేని విధంగా అత్యధిక ఆర్థిక నిధులను పొందింది. (11) బిసి సమాఖ్యలకు సంబంధించిన నిధుల కేటాయింపు కూడా గణనీయంగా పెరిగింది.

39. సంక్షేమ హాస్టళ్లు మరియు రెసిడెన్షియల్ పాఠశాల వ్యవస్థ పథకాన్ని అమలు పరచడంలో ఆంధ్రప్రదేశ్ అగ్రగామిగా ఉంది. ఇది యావత్ దేశానికే ఆదర్శంగా ఉంది. 2018-19 విద్యా సంవత్సరం నుండి ఎస్‌సి, ఎస్‌టి, బిసి మరియు మైనారిటీ కమ్యూనిటీలకు చెందిన 3.3 లక్షల మంది విద్యార్థులు 3,723 హాస్టళ్లలో, 1121 సంక్షేమ నైవాసిక పాఠశాలల్లో 1.7 లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారు.

40. రాష్ట్రాన్ని విజ్ఞాన కేంద్రంగా రూపొందించడానికి మరియు విజ్ఞాన అన్వేషణలో ఏ ఒక్కరూ వెనుకబడిపోకుండా చూడటానికిగాను 2017-18 లో ప్రారంభించిన జన్మభూమి పోర్టల్ ద్వారా దేశంలోనే అతి పెద్దదైన మెట్రిక్ అనంతర స్కాలర్‌షిప్‌ల సమగ్ర పథకాన్ని అమలుపరచడమవుతున్నది. ఈ పథకం 2,981 కోట్ల వార్షిక వ్యయంతో 16.80 లక్షల ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనారిటీలు, కాపు, ఇబిసి విద్యార్థులకు ప్రయోజనం చేకూర్చుతున్నది. ప్రస్తుతం, విద్యార్థులకు ప్రతి నెల నిర్వహణ ఫీజును, ప్రతి త్రైమాసానికి విద్యా సంస్థలకు బోధనా రుసుము చెల్లించడమవుతున్నది. 16.8 లక్షల మంది మెట్రిక్ అనంతర స్కాలర్‌షిప్ విద్యార్థుల మరింత ప్రయోజనం కోసం 2018-19 విద్యా సంవత్సరం నుండి విద్యార్థులకు చెల్లించిన నిర్వహణ రుసుములను క్రమబద్ధీకరించి, పెంచేందుకు కూడా ప్రభుత్వం ప్రతిపాదిస్తున్నది.

41. బాలికలకు సాధికారతను కల్పించి మద్దతును ఇవ్వడానికి మరియు నిర్బంధ వివాహ రిజిస్ట్రేషన్‌ను ప్రోత్సహించడానికి 2018-19 సంవత్సరం నుండి వివాహ సంబంధిత ప్రోత్సాహక పథకాలన్నింటికీ చంద్రన్న పెళ్లి కానుక, సింగిల్ డెస్క్

విధానాన్ని అమలుపరచడమవుతుంది. ఇందులో రూ.50,000/-ల ప్రోత్సాహకంతో ఎస్‌టి వధువులకు గిరిపుత్రిక పథకాన్ని; మైనారిటీ వధువులకు దుల్హన్ పథకాన్ని, రూ.40,000/-ల ప్రోత్సాహకంతో ఎస్‌సి వధువులకు, రూ.35,000/-ల ప్రోత్సాహకంతో బిసి వధువులకు నూతన చంద్రన్న పెళ్లి కానుక పథకాన్ని చేర్చడమయింది.

42. పటిష్టవంతమైన నిర్వహణ మరియు సమర్థవంతమైన సర్వీసు బట్వాడాకు వీలు కలిగించడానికి ఆన్‌లైన్ పోర్టల్స్‌ను సమీకృతం చేసి, బయోమెట్రిక్స్ మరియు ఎనలటిక్స్‌ను ఏర్పాటు చేసిన మీదట సంక్షేమ శాఖలన్నింటి కార్యకలాపాలను ఏకీకృతం చేయడమవుతుంది. 2017లో సంక్షేమ ఆర్థిక సంస్థల ఆన్‌లైన్ లబ్ధిదారు నిర్వహణ, పర్యవేక్షక వ్యవస్థకు సిఎస్‌ఐ-నిహిలెంట్ ఇ-గవర్నెన్స్ అవార్డును, జన్మభూమి పోర్టల్‌కు స్కాచ్ అవార్డును గెలుచుకున్నాయి. 2017-18లో అన్ని హాస్టళ్లు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో డిజిటల్ తరగతి గదులు మరియు వర్చువల్ బోధనను వినియోగించాలని ప్రతిపాదించడమయింది.

43. గత నాలుగు సంవత్సరాలలో షెడ్యూల్డు కులాల అంశానికి రూ.29,025 కోట్లు కేటాయించడమయింది. దీర్ఘకాలిక ప్రణాళిక క్రింద రూ. 226.24 కోట్ల వ్యయంతో 1,005 ఎస్‌సి జనావాసాలకు రక్షిత త్రాగునీటిని అందించడమవుతున్నది. రూ.452.08 కోట్ల వ్యయంతో 446 రోడ్లు వేయడమవుతున్నది.

44. గత నాలుగు సంవత్సరాలలో, వార్షికంగా 24 లక్షలకు పైబడిన ఎస్‌సి విద్యార్థులకు ప్రయోజనం చేకూర్చే విద్య మరియు సంబంధిత పథకాల కోసం రూ.5,487.91 కోట్ల మొత్తాన్ని కేటాయించడమయింది. నైవాసిక పాఠశాల వ్యవస్థను పటిష్టపరచడమవుతున్నది. నాబార్డు క్రింద ఎనిమిది నూతన పాఠశాలలను మంజూరు చేయడమయింది. రూ.150 కోట్ల వ్యయంతో ప్రస్తుతమున్న మౌలిక సదుపాయాలను మెరుగుపరచడమవుతున్నది.

45. సుస్థిర జీవనోపాధులు కల్పించడం కోసం గత నాలుగు సంవత్సరాలలో 6.56 లక్షల మంది లబ్దిదారులకు ఎస్‌సి కార్పొరేషన్ రూ.7,684.54 కోట్లు మంజూరు చేసింది. సఫాయి కర్మచారీల కోసం ఎన్ఎస్ఎఫ్‌డిసి పథకం మరియు ఎన్ఎస్‌కెఎఫ్‌డిసి పథకాన్ని పునరుద్ధరించి, 2017-18లో వరుసగా రూ.120 మరియు రూ.30 కోట్ల వ్యయాన్ని సమకూర్చడమయింది. ఎస్‌సి యువత కోసం 200 ఇన్నోవా కార్లు మరియు 100 టయోటా వాహనాలకు ఆర్థిక సహాయం చేయడమయింది. ఎస్‌సి సఫాయి కర్మచారీల వాహనాలకు ఆర్థిక సహాయం చేయడమయింది. ఎస్‌సి సఫాయి కర్మచారీల పునరావాసం కోసం (500) ట్రాక్టర్-ట్రైలర్స్‌ను మంజూరు చేయడమవుతున్నది.

46. 2017-18 సంవత్సరంలో యూనిట్ ధరను ఎకరా ఒక్కింటికి రూ.15 లక్షల వరకు గణనీయంగా పెంచుతూ భూమిలేని ఎస్‌సి మహిళల కోసం సాగులోలేని భూమి కొనుగోలు పథకాన్ని ప్రభుత్వం పునరుద్ధరించింది. రూ.200 కోట్ల వ్యయంతో 4,333 ఎకరాల విస్తీర్ణాన్ని కొనుగోలు చేయడమవుతున్నది.

47. నూతన 'జగ్జీవన్ జ్యోతి' పథకం రూ.159.23 కోట్ల వ్యయంతో 10.53 లక్షల ఎస్‌సి కుటుంబాలకు ఉచితంగా 75 యూనిట్లు సమకూర్చుతున్నది. రూ.18.28 కోట్ల వ్యయంతో 9.18 లక్షల ఎస్‌సి కుటుంబాలకు ఉచితంగా రెండు అదనపు ఎల్ఇడి బల్బులను సరఫరా చేయడమయింది.

48. సమన్యాయం మరియు సామాజిక న్యాయం అందేటట్లు చూడడానికి, 2015, మే 1వ తేదీన సాంఘిక సంక్షేమ శాఖ జి.ఓ.ఎంఎస్.నెం. 25లో జారీ చేసిన ఉత్తరువుల ప్రకారం ఆర్థిక మద్దతు పథకాలతో సహా శాసనేతర ప్రయోజనాలు ఎస్‌సి ఉప కులాల జనాభాకు దామాషా ప్రకారం వర్తింపచేసేటట్లు చూడడానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది.

49. భారత రాజ్యాంగ పితకు నివాళిగా రూ.97 కోట్ల వ్యయంతో 125 అడుగుల ఎత్తైన డా॥ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహంతో, మెమోరియల్ కాంప్లెక్సు, ధ్యానమందిరం, మెమోరియల్ గార్డెన్, కన్వెన్షన్ సెంటర్ మరియు సహసంబంధ సౌకర్యాలతో అంబేద్కర్ స్మృతి వనాన్ని ఏర్పాటు చేయడమవుతున్నది. ఈ చారిత్రాత్మక ప్రాజెక్టు కోసం అమరావతిలో మైదాన ప్రదేశంలో 20 ఎకరాల స్థలాన్ని కేటాయించడమయింది.

50. షెడ్యూల్డు తెగల సంక్షేమం మరియు అభివృద్ధి కోసం 2014-15 నుండి 2017-18 మధ్య ఎస్‌టి అంశం క్రింద రూ.10,033.45 కోట్లు కేటాయించడమయింది. 1,057 జనావాసాలకు రక్షిత త్రాగునీరు అందించేందుకు రూ.155.9 కోట్లు ఖర్చు చేయడమవుతున్నది. గిరిజన జనావాసాలకు రోడ్డు అనుసంధానతను కల్పించేందుకు గాను రూ.863 కోట్లతో 2,871 కి.మీ. రోడ్లు వేయడమవుతున్నది. గిరిజన ప్రాంతాలలోని అన్ని గ్రామ పంచాయతీలలో బ్రాడ్ బ్యాండ్ కనెక్టివిటీ సమకూర్చాలని ప్రభుత్వం ప్రతిపాదిస్తున్నది. తద్వారా డిజిటల్ విప్లవం నుండి వారు కూడా ప్రయోజనం పొందవచ్చు.

51. చింతూరులో నూతన ఐటిడిఎను ఏర్పాటు చేయడమయింది. సుపరిపాలన మరియు షెడ్యూల్డు ప్రాంతంలో ఎస్‌టి అంశం, రక్షణ చట్టాలు సమర్ధవంతంగా అమలు జరిగేటట్లు చూడడానికి గాను ప్రధాన ఐటిడిఎలన్నింటిలో ప్రాజెక్టు అధికారులుగా ఐఎఎస్ అధికారులను నియమించడమయింది.

52. ఎస్‌టి విద్యార్థులకు విద్య మరియు సంబంధిత పథకాల కోసం 2014-15 నుండి 2017-18 వరకు రూ.3,066 కోట్లు కేటాయించడమయింది. మెట్రిక్ పూర్వ ఎస్‌టి హాస్టళ్లన్నింటినీ రెసిడెన్షియల్ పాఠశాలలుగా మార్చడమయింది. (14) ఏకలవ్య ఆదర్శ రెసిడెన్షియల్ పాఠశాలలు పని చేస్తున్నాయి.

53. సుస్థిర జీవనోపాధులు కల్పించడం కోసం, 2014-15 నుండి 2017-18 మధ్య ఎస్‌టి కార్పొరేషన్‌కు రూ.552.86 కోట్లు కేటాయించడమయింది. 3,47,819 మంది లబ్దిదారులకు రుణాలు మంజూరు చేయడమయింది. పునరుద్దరించిన ఎన్ఎస్‌టిఎఫ్‌డిసి పథకం క్రింద రూ. 30 కోట్ల వ్యయంతో 230 ఇన్నోవా మరియు బొలెరో వాహనాలు మంజూరు చేయడమయింది.

54. కాఫీ తోటల పెంపకం కోసం 87,367 మంది షెడ్యూల్డు తెగల రైతులకు రూ.59.87 కోట్లను విడుదల చేయడమయింది. ప్యారిస్‌లో ఇప్పుడు అరకు కాఫీ ఉంది మరియు రైతు ఉత్పత్తిదారు సంస్థలను పటిష్టపరచడం మరియు మార్కెటింగు

మరియు స్టోరేజీ మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం ద్వారా గిరిజన ప్రాంతాలలో మిరియాలు, అల్లం, పసుపు, జీడిపప్పు, విదేశీ కూరగాయలు, పళ్లు మరియు ఇతర మసాలా దినుసులకు సంబంధించిన అగ్రి వాల్యు చెయిన్స్‌ను అభివృద్ధి చేయడంపై ప్రభుత్వం దృష్టిసారిస్తున్నది.

55. గిరిపుత్రిక కళ్యాణ పథకం క్రింద, ఇప్పటివరకు 2,388 గిరిజన వధువుల కోసం రూ.12 కోట్లను మంజూరు చేయడమయింది. మలేరియా పీడిత జనావాసాలలో 29.52 లక్షల ఎల్ఎల్ఎన్ దోమతెరలను పంపిణీ చేయడమయింది. "జగ్జీవన్ జ్యోతి" పథకం క్రింద 3.98 లక్షల గిరిజన కుటుంబాలకు లబ్ధి చేకూరుస్తూ రూ.39 కోట్లను వెచ్చించడమయింది.

56. 2014-15 నుండి 2017-18 కాలంలో, 2014-15తో పోల్చితే 2017-18కు సంబంధించిన వ్యయంలో (66.4) శాతం పెరుగుదలతో, బిసి ఉప-ప్రణాళికకు రూ.25472.00 కోట్ల మొత్తాన్ని కేటాయించడమయింది.

57. బి.సి. విద్యార్థుల కోసం ఎన్‌టిఆర్ విదేశీ విద్యాదరణ మరియు ఎన్‌టిఆర్ ఉన్నత విద్యాదరణ అనే కొత్త పథకాలను ప్రవేశపెట్టడమయింది. రూ. 267 కోట్ల మొత్తం వ్యయంతో 75 కొత్త నైవాసిక పాఠశాలలు మరియు 2 కొత్త నైవాసిక జూనియర్ కళాశాలలను మంజూరు చేసి, ప్రస్తుతమున్న 12 నైవాసిక పాఠశాలలను జూనియర్ కళాశాలలుగా అప్‌గ్రేడ్ చేయడమయింది. రూ.229.76 కోట్ల వ్యయంతో నైవాసిక పాఠశాలల మౌలిక సదుపాయాల అప్‌గ్రేడేషన్‌ను మంజూరు చేయమడమయింది.

58. బి.సి. ఆర్థిక సంస్థకు చేసే కేటాయింపు 2014-15లోని రూ. 70 కోట్ల నుండి 2017-18లో రూ. 666 కోట్లకు పెంచడమయింది. అంతేగాక, 2018-19 సంవత్సరంలో 5.00 లక్షల లబ్ధిదారులకు వర్తింపు చేయడానికి ఆదరణ పథకాన్ని తిరిగి ప్రవేశపెట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది.

59. రజకులు, నాయీ బ్రాహ్మణ, వడ్డెర, భట్రాజు, సగర / ఉప్పర, వాల్మీకి / బోయ, కృష్ణ బలిజ / పూసల, మేదర, విశ్వ బ్రాహ్మణ, కుమ్మరి, శాలివాహన మరియు కల్లుగీత సామాజిక వర్గాలకు చెందిన సభ్యులకు లాభదాయక జీవనోపాధిని కల్పించడం కోసం సంక్షేమ సమాఖ్యలకు 2017-18లో రూ.315 కోట్లను కేటాయించడమయింది. వ్యక్తిగత సభ్యులకు ప్రయోజనం కల్పించడం కోసం ప్రస్తుత పథకాన్ని పునర్ నిర్మించడమయింది. మొదటిసారిగా కల్లుగీత కార్మికుల సంక్షేమం కోసం 2017-18 లో రూ.35 కోట్లను కేటాయించడమయింది.

60. గ్రూప్-ఎ జాబితాలో రూపొందించిన 32 బిసి సామాజిక వర్గాల సంక్షేమం కోసం, ఆంధ్రప్రదేశ్ అత్యంత వెనుకబడిన తరగతుల సంక్షేమం మరియు అభివృద్ధి సంస్థను ఏర్పాటు చేసి, 2017-18లో రూ. 60 కోట్లను కేటాయించడమయింది.

61. కాపు సామాజిక వర్గ సంక్షేమం, అభివృద్ధికి వీలుకల్పిస్తూ, వారి ఆకాంక్షలను నెరవేర్చడానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఆంధ్రప్రదేశ్ కాపు సంక్షేమం మరియు అభివృద్ధి సంస్థను ఏర్పాటు చేసి, విద్య, జీవనోపాధి మరియు నైపుణ్యాభివృద్ధి వంటి వాటితో కూడివున్న కొత్త పథకాల కోసం గత 3 సంవత్సరాలలో రూ.2,100 కోట్లను కేటాయించడమయింది. కాపు విద్యార్థులకు, పోస్ట్-మెట్రిక్ స్కాలర్‌షిప్‌ల క్రింద 2017-18 నుండి నిర్వహణ రుసుమును మంజూరు చేయడమవుతున్నది.

62. 2017-18వ సంవత్సరంలో ఆర్థికంగా వెనుకబడిన తరగతుల సంక్షేమం కోసం ప్రభుత్వం రూ.263 కోట్లను కేటాయించింది. ఇది మునుపెన్నడూ చేయనంత అత్యధిక కేటాయింపు.

63. 2014-15 నుండి 2017-18 వరకు గల కాలంలో అల్పసంఖ్యాక వర్గాల సంక్షేమం కోసం రూ.2,679.38 కోట్లను కేటాయించడమయింది. విద్యాపరమైన అభివృద్ధిపై దృష్టిసారించి రూ.90 కోట్ల వ్యయంతో 6 కొత్త రెసిడెన్షియల్ పాఠశాలలను మంజూరు చేయడమయింది. విదేశీ విద్య మరియు ఎన్‌టిఆర్ విద్యోన్నతి అనే కొత్త పథకాలను ప్రారంభించడమయింది.

64. సుస్థిరమైన జీవనోపాధులను కల్పించడం కోసం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అల్పసంఖ్యాక వర్గాల ఆర్థిక సంస్థ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్రైస్తవ (అల్పసంఖ్యాక వర్గాలు) కార్పొరేషన్ ద్వారా 2014-15 నుండి 2017-18 వరకు గల కాలంలో 40,111 మంది లబ్ధిదారులకు రుణాలను మంజూరు చేయడమయింది. పేష్ ఇమామ్స్ మరియు మౌజామ్స్ మరియు రంజాన్ తోఫా పథకం కోసం కొత్త గౌరవ వేతన పథకాన్ని అమలు చేయడమవుతున్నది. కడప మరియు విజయవాడలలో హజ్‌హౌస్‌ను మంజూరు చేయడమయింది. దుల్హన్ పథకం నుండి 10,954 మంది వధువులు లబ్ధిపొందారు.

65. క్రైస్తవ సామాజిక వర్గం కోసం, జెరూసలెం పవిత్ర భూమి తీర్థయాత్ర పథకాన్ని పునరుద్ధరించి, ప్రతి యాత్రికునికి సబ్సిడీని రూ.20,000/-ల నుండి రూ.40,000/-ల వరకు పెంచడమయింది. చర్చి నిర్మాణం కోసం గ్రాంటును రూ.3.00 లక్షల నుండి రూ.5.00 లక్షలకు పెంచడమయింది. గుంటూరులో క్రైస్తవ భవనాన్ని మంజూరు చేయడమయింది. అంతేగాక చంద్రన్న క్రిస్మస్ కానుక అనే కొత్త పథకం ద్వారా ఒక లక్ష క్రైస్తవ కుటుంబాలకు లబ్ధి చేకూర్చడమయింది.

66. ఆంధ్రప్రదేశ్ సమాజంలోని అన్ని వర్గాలు సమానమైన వృద్ధి మరియు అభివృద్ధి కోసం హక్కు కలిగి ఉంటాయనీ, వాస్తవిక కాలపరిపాలనతో కూడిన సుస్థిరమైన అభివృద్ధి లక్ష్యాల రూపకల్పనకు, సమాజ వికాసం మరియు కుటుంబ వికాసానికి వీలుకల్పిస్తుందని అది విశ్వవ్యాప్త సుసంపన్నత మరియు సంతోషం నిమిత్తం మన సమాజంలోని అన్ని వర్గాల సాధికారతకు దారితీస్తుందని ప్రభుత్వం విశ్వసిస్తున్నది.

**మహిళ సాధికారిత - సామాజిక మూలధనం :**

67. రాష్ట్రంలోని 86 లక్షల మహిళా స్వయం సహాయక బృందాల సభ్యుల కోసం అంచనా వేసిన రూ.8600 కోట్ల వ్యయంతో ప్రతి ఎస్‌హెచ్‌జి మహిళకు రూ.10,000/-లను అందించడానికి నా ప్రభుత్వం కట్టుబడి ఉంది. దీనికి సంబంధించి

ఇప్పటి వరకు రూ.6,993 కోట్లను విడుదల చేయడమయింది. అదనంగా, వడ్డీ సబ్సిడీ నిమిత్తం రూ.2514 కోట్ల మొత్తాన్ని చెల్లించడమయింది. రాబోయే సంవత్సరంలో మిగిలిన వడ్డీ రాయితీని విడుదల చేయడానికి నా ప్రభుత్వం కట్టుబడివుంది. వచ్చే సంవత్సరంలో మిగిలిన వడ్డీ సబ్సిడీని విడుదల చేయడానికి నా ప్రభుత్వం కట్టుబడి ఉంది. దేశవ్యాప్తంగా జాతీయ బ్యాంకు అనుసంధాన మొత్తంలో 37 శాతంగా ఉన్న 98 శాతం తిరిగి రికవరీతో జీరో వడ్డీతో ప్రతి సంవత్సరం రూ.13,500 కోట్లను సమకూర్చడంతో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే ఒకే ఒక రాష్ట్రంగా ఉండడం గర్వించదగ్గ విషయం. తమ ఆదాయాన్ని మెరుగుపరచుకోవడానికి జీవనోపాధి కార్యకలాపాలను చేపట్టడం కోసం ఎస్‌హెచ్‌జి మహిళలకు స్త్రీనిధి సహకార సంఘం వడ్డీలేని బ్యాంకు రుణాల కోసం రూ.1000 కోట్లను ఏర్పాటుచేస్తున్నది. వడ్డీలేని రుణాలను సమకూర్చడం ద్వారా మరియు వారు వివిధ ప్రభుత్వ పథకాలను పొందడానికి వీలుకల్పిస్తూ ప్రతి ఎస్‌హెచ్‌జి మహిళల కుటుంబానికి రూ.10,000/-ల ఆదాయం వచ్చేటట్లు చూడాలని నా ప్రభుత్వ ఉద్దేశిస్తున్నది.

68. నా ప్రభుత్వం సాధికారమిత్ర అనే ఒక కొత్త పథకాన్ని ప్రారంభించింది. అందులో అర్హత గల లబ్ధిదారులను చేరుకోవడానికి ప్రభుత్వ పథకాల సర్వీసు బట్వాడాను మెరుగుపరచడం కోసం ప్రభుత్వం మరియు ఆమె ఇరుగుపొరుగులోని 30-35 కుటుంబాల మధ్య శిక్షణ పొందిన ఒక ఎస్‌హెచ్‌జి మహిళ వారధిగా వ్యవహరిస్తుంది. ఈ పథకంలో గ్రామీణ ప్రాంతంలో 3.57 లక్షల మహిళలు మరియు పట్టణ ప్రాంతాలలో 1.14 లక్షల మహిళలను నియమించుకోవడమయింది.

69. ప్రమాదకర మరణాలు లేదా శాశ్వత వైకల్యం ఏర్పడిన సందర్భంలో రూ.5.00 లక్షలు, 18-50 సంవత్సరాల వయోవర్గంలోని వ్యక్తులకు సహజ మరణాల నిమిత్తం రూ.2.00 లక్షలు మరియు 51-60 సంవత్సరాల వయోవర్గం కోసం రూ.30,000/-ల బీమా వర్తింపును సమకూరుస్తూ రాష్ట్రంలోని 2.46 కోట్ల పౌరులకు వర్తింపచేస్తూ పిఎంజెజెబివై-చంద్రన్న బీమా పథకాన్ని నా ప్రభుత్వం అమలు చేస్తున్నది. 2016-17లో

79,960 కుటుంబాలకు రూ.590 కోట్ల చెల్లింపు మొత్తాన్ని పంపిణీ చేయడమయింది. అదనంగా ఈ పథకం క్రింద విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లుగా రూ.202 కోట్లను మంజూరు చేయడమయింది. ఎస్‌హెచ్‌జి మహిళా సమాఖ్యలు విస్తృత వర్తింపుతో నాణ్యమైన సేవలను అందిస్తూ మరియు నిర్వహిస్తున్న ఈ పథకం దేశంలోనే విశిష్టమైన పథకంగా ఉంది.

70. నా ప్రభుత్వం సాంకేతిక-ఆధారిత ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా రాష్ట్రంలోని చివరి వ్యక్తి వరకు ఆహార భద్రతను కల్పిస్తుంది. నిత్యావసరాల సరుకులను సరఫరా చేయడం ద్వారా చాలావరకు దారిద్ర్యరేఖకు దిగువున ఉన్న 1.42 కోట్ల కుటుంబాలకు సేవలను అందించడమవుతున్నది. గిరిజన కుటుంబాలకు సబ్సిడీ ధరతో నెలకు ఒక కార్డుకు 1 కేజీ కంది పప్పును పంపిణీ చేయడమవుతున్నది. ప్రతి కుటుంబంలో పండగలను జరుపుకునేటట్లు చూసే దృష్ట్యా, క్రిస్మస్ కానుక, సంక్రాంతి కానుక మరియు రంజాన్ తోఫా క్రింద ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా సరుకులను సమకూర్చడమయింది. చౌక ధరల దుకాణాలలో సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడంలో దేశంలోనే ఆంధ్రప్రదేశ్ మొట్టమొదటి రాష్ట్రంగా ఉంది. వ్యయంలో రూ.1526 కోట్లుగా అంచనా వేసిన పొదుపుకు ఈ చర్య దోహదపడింది.

71. మరో కొత్త చర్యలో భాగంగా, పైలెట్ ప్రాజెక్టుగా గుంటూరు మరియు విజయవాడలలో చంద్రన్న విలేజ్ మాల్‌ను నా ప్రభుత్వం ప్రారంభించింది. అందులో పట్టణ ప్రాంతాలకు దూరంగా నివసిస్తున్న వినియోగదారులకు సరసమైన ధరకు బ్రాండెడ్ ఉత్పత్తులను అందించడానికి ప్రస్తుతమున్న చౌక ధరల దుకాణాలను వైవిధ్యీకరించడమవుతుంది. మొదటి దశలో రాష్ట్ర వ్యాప్తంగా అట్టి 6500 మాల్స్‌ను అభివృద్ధి చేయాలని ప్రభుత్వం ప్రతిపాదిస్తున్నది.

72. నూటికి నూరు శాతం ఎల్‌పిజి కనెక్షన్ రాష్ట్రాన్ని సాధించేందుకు దేశంలోనే అతిపెద్ద మొదటి రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ అవిర్భవించింది. 2017-18 లోనే దీపం పథకం క్రింద 12.46 లక్షల ఎల్‌పిజి కనెక్షన్లను సమకూర్చడమయింది. ఈ తేదీ వరకు

తీసుకున్న లబ్ధిదారుల మొత్తం సంఖ్య 54.39 లక్షల కుటుంబాలుగా ఉన్నాయి. గిరిజన సంక్షేమ ప్యాకేజీ క్రింద 1.57 లక్షల గిరిజన కుటుంబాలకు మినీ ఎల్‌పిజి సిలిండర్లను ఈ శాఖ సరఫరా చేస్తున్నది.

73. వయోవృద్ధులు/వితంతువులు/నేతకారులు మరియు గీతకార్మికులు/ఆదిమ గిరిజన వర్గాలు/కళాకారులు/మూత్ర పిండాల రోగులు/79 శాతం కన్నా తక్కువ అంగవైకల్యం గల దివ్యాంగులకు నెలవారీ ర.1000/-ల ఫించను మరియు 80 శాతం కంటే ఎక్కువ అంగవైకల్యం గల వ్యక్తులకు నెలకు రూ.1500/-ల పింఛన్‌ను సమకూరుస్తున్నట్టి సామాజిక పరిరక్షణ పథకం అయిన 'ఎన్‌టిఆర్ భరోసా' ను నా ప్రభుత్వం అమలుచేస్తున్నది. నెలవారీ మొత్తం పెంపుదలతో ఇది యావత్ దేశంలోనే అతిపెద్ద సామాజిక భద్రత పథకంగా రూపొందుతూ పింఛన్ల సంఖ్య ఇప్పుడు 50 లక్షల మార్కును దాటాలని ప్రతిపాదించడమయింది. రాబోయే సంవత్సరం నుండి హిజ్రాలు, ఒంటరి మహిళలకు రూ.1500/-ల పింఛనును నా ప్రభుత్వం ప్రస్తుతం ప్రవేశపెడుతున్నది. విశిష్టమైన ఈ కార్యక్రమంపై ఈ సంవత్సరం రూ. 5450 కోట్ల మొత్తాన్ని నా ప్రభుత్వం ఖర్చు చేస్తున్నది. దీనిలో కేంద్ర ప్రభుత్వ వాటా 9.3 లక్షల పింఛనుదార్లకు రూ.300/-ల చొప్పున రూ.284.17 కోట్లు మాత్రమే ఉంది.

**ఆరోగ్యం - సంతోషానికి పునాది :**

74. నా ప్రభుత్వం సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను సాధించేందుకు మతా, శిశు ఆరోగ్య మెరుగుదలకు నిరంతరం వినూత్న చర్యలు చేపడుతున్నది. ఎన్‌టిఆర్ వైద్య సేవ క్రింద మెరుగైన మరియు పటిష్టవంతమైన సేవలను అందించేందుకు కుటుంబానికి ఆర్థిక వర్తింపు నగదు పరిమితిని రూ.2.00 లక్షల నుండి రూ.2.50 లక్షలకు పెంచుతూ దారిద్ర్య రేఖకు దిగువున ఉన్న పేద ప్రజలకు నా ప్రభుత్వం 1044 (873 సర్జికల్ మరియు 171 మెడికల్) ప్రొసీజర్లను అమలుచేస్తున్నది.

75. దేశంలో ఆంధ్రప్రదేశ్ మాత్రమే అన్ని జిల్లా ఆసుపత్రులలో ఉచితంగా సిటి మరియు ఎంఆర్ఐ స్కానింగ్‌ను ఉచితంగా అందిస్తున్నది. మంగళగిరిలో ఎఐఐఎంఎస్ మరియు అమరావతి రాజధాని నగరంలో పలు ప్రపంచ శ్రేణి పరిశోధనా వైద్య కేంద్రాలు మరియు ఆసుపత్రులను ఏర్పాటుచేసి, రాష్ట్ర ఆరోగ్య ప్రొఫైల్‌లో గుణాత్మక మార్పు తీసుకువస్తుందని నేను విశ్వసిస్తున్నాను.

76. ఐఎంఆర్, ఎంఎంఆర్, పౌష్టికాహార లోపాన్ని తగ్గించడం, 1.46 కోట్ల ఉచిత ల్యాబ్ టెస్టులు, 7.2 లక్షల ఉచిత టెలి రేడియాలజీ సేవలతో కలుపుకొని జాతీయ ప్రామాణికాలను చేరుకోవడం వంటివి నా ప్రభుత్వం యొక్క ఇతర ఆరోగ్య సంబంధిత చర్యలుగా ఉన్నాయి. వీటికి అదనంగా, 2.4 లక్షల మంది తల్లులు, తల్లి బిడ్డ ఎక్స్‌ప్రెస్‌ను వినియోగించుకున్నారు. 1.6 లక్షల ఎన్‌టిఆర్ బేబి కిట్లు మరియు 21 లక్షల దోమ తెరలను పంపిణీ చేయడమయింది. ఎన్‌టిఆర్ వైద్య సేవ క్రింద 1.97 లక్షల రోగులను వర్తింపులోకి తీసుకురావడమయింది. 2.92 లక్షల మంది గర్భిణీలకు మరియు బాలింతలకు వర్తింపుచేస్తూ 104 ప్రాజెక్టులలో నా ప్రభుత్వం 'అన్న అమృత హస్తం' కార్యక్రమాన్ని అమలు చేస్తున్నది.

77. నాణ్యతతో కూడిన సురక్షిత ప్రసవాలు జరిగేటట్లు చూడటానికి 'పిపిపి' విధానంలో ఆరోగ్య సేవలను కూడా సమకూర్చడమవుతున్నది. సాంకేతిక సూచనలను అందించేందుకు సాంకేతిక భాగస్వామిగా ప్రఖ్యాతిగాంచిన జాతీయ, అంతర్జాతీయ సంస్థలను నియమించడమయింది. ఈ విధానం క్రింద అందించే సేవలలో తల్లి బిడ్డ ఎక్స్‌ప్రెస్, ఎన్‌టిఆర్ వైద్య పరీక్ష, ఉచిత డయాగ్నస్టిక్ లేబొరేటరీ సేవలు, టెలిరేడియాలజి ఎక్స్‌రే సేవలు, టెలి రేడియాలజి సిటి స్కాన్, ఎన్‌టిఆర్ బేబికిట్, జాతీయ ఉచిత డయాలసిస్, చంద్రన్న సంచార చికిత్స, ముఖ్యమంత్రి ఆరోగ్య కేంద్రాలు, ముఖ్యమంత్రి ఇ-కంటి కేంద్రం, బయోమెడికల్ ఎక్విప్‌మెంట్ మెయింటెనెన్స్ సర్వీసు, ఆసుపత్రి పారిశుద్ధ్యం, సెక్యూరిటీ, చీడలు, ఎలుకల నియంత్రణ, పిహెచ్‌సి పారిశుద్ధ్య సేవలు, ఆసుపత్రి లినెన్ మరియు లాండ్రి సేవలు, మహా ప్రస్థానం వంటివి

చేరి ఉన్నాయి. ఈ కార్యక్రమాలతో సహా సంబంధం గల సాంకేతిక భాగస్వాములుగా జార్జి ఇన్స్టిట్యూట్ ఫర్ గ్లోబల్ హెల్త్, ఇంటర్నేషనల్ అకాడమీ ఆఫ్ ఎన్విరాన్‌మెంట్ & పబ్లిక్ హెల్త్, పోస్ట్ గ్రాడ్యుయేషన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ & రీసెర్చ్, టాటా ఇన్స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్స్, ప్రపంచ ఆరోగ్య సంస్థ, సిఎస్ఐఆర్, క్వాలిటీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా, జాతీయ గుర్తింపు మండలి, ఇంధన పరిశోధన సంస్థ, ఎఐఐఎంఎస్ మరియు అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా ఉన్నాయి.

## విద్యా హబ్ - విజ్ఞానవంతమైన ఆర్థిక వ్యవస్థగా పరిణామం చెందడం కోసం :

78. 2019 నాటికి నూటికి నూరు శాతం అక్షరాస్యతను సాధించడానికి భవిష్యత్ ఆర్థిక వృద్ధి కల్పించడానికి అంగీకరించిన ఉపాధికి మార్గంగా విజ్ఞానవంతమైన ఆర్థిక వ్యవస్థగా రాష్ట్రాన్ని రూపాంతరీకరించే దిశగా ఏపి ఇ-నాలెడ్జి ఎక్ఛేంజ్ ద్వారా ఆన్‌లైన్ కోర్సులు నిర్వహించడంపై నా ప్రభుత్వం దృష్టిసారిస్తుంది. ఇది విద్యార్థులు, పాఠశాలలు మరియు పరిశోధకుల చర్చలకు వేదికగా ఉంటుంది. ఈ ప్రయత్నంలో దాదాపు ఒక లక్ష మంది ఉపాధ్యాయులు ఇప్పటికే భాగస్వాములుగా ఉన్నారు.

79. జీవిత కాల ఆర్జన కోసం పునాదిగా ప్రాథమిక విద్య నమోదు, మౌలిక సదుపాయాలు మరియు అభ్యాసన ఫలితాల కోసం నా ప్రభుత్వం సంతృప్త స్థాయి విధానంలో ముందుకువెళుతున్నది. 2017-18 సంవత్సరంలో 2358 డిజిటల్ తరగతి గదులను ఏర్పాటు చేయాలని ప్రతిపాదించడమయింది. 3500 పాఠశాలల వర్చువల్ తరగతి గది మరియు ఇంటర్‌నెట్ కనెక్టివిటీని కల్పించడమయింది. అన్ని తరగతుల కోసం పాఠశాలలలో భౌతిక అక్షరాస్యతను ప్రోత్సహించడమయింది. నాణ్యమైన విద్యను అందించడానికి వీలుగా నా ప్రభుత్వం 4000 ఆదర్శ పాఠశాలలను ఏర్పాటు చేసింది. 'బడికొస్తా' పథకం క్రింద 9వ తరగతి వరకు బాలిక విద్యార్థులకు 1.82 లక్షల సైకిళ్లను సమకూర్చడమయింది. పాఠశాలలకు ఎంఐఎస్‌ను సమకూర్చడం, ఆధార అనుసంధాన విద్యార్థి నమోదు డేటా, బయోమెట్రిక్ హాజరు, విద్యార్థులు,

ఉపాధ్యాయుల పనితీరుపై కెపిఐలు, పాఠశాల విద్య స్థాయిని పెంచడానికి పాఠశాల మౌలిక సదుపాయాలు, సక్రమంగా టీచరు - విద్యార్థి నిష్పత్తి ఉండేలా చూడటం వంటి చర్యలు ప్రోత్సాహకర ఫలితాలను ఇస్తున్నాయి.

80. ఆంధ్రప్రదేశ్‌ను ఒక విజ్ఞానపరమయిన ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడానికి ఉన్నత విద్యలో స్థూల నమోదు నిష్పత్తిని మెరుగుపరచడానికి నా ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకొంటున్నది. ఈ దిశగా, ప్రపంచ స్థాయి సంస్థలను ఆకర్షించేందుకు ప్రైవేటు విశ్వవిద్యాలయ చట్టాన్ని రూపొందించింది. సాంకేతిక విద్య రాష్ట్రంలో నూతన శిఖరాలకు చేరుకొంటూ, ఇంజనీరింగ్, మెడిసిన్, మేనేజ్‌మెంట్ మరియు ఇతర అంశాలలో కొత్తగా ప్రాముఖ్యత గల సంస్థలు రావడంతో నా ప్రభుత్వం సాంకేతిక విద్యా హబ్‌గా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దుతుందని విశ్వసిస్తున్నాను. రాష్ట్రంలో పాలిటెక్నిక్‌లు మరియు ఐటిఐలను బలోపేతం చేయడాన్ని ఉద్యోగాల కల్పన కోసం కీలకమయిన అంశంగా గుర్తించడమయింది.

## గ్రామీణ మౌలిక సదుపాయాలు- కనీస అవసరాలు కల్పించడం- సమాజ వికాసం :

81. పోటీతత్వాన్ని ప్రోత్సహించడానికి, కొన్ని మౌలిక సదుపాయాల లభ్యతను నిర్ధారించడానికి, సంక్షేమ నిబంధనలను సంతృప్తిపరచడానికి గ్రామ పంచాయతీల కోసం 'టెన్ స్టార్ రేటింగ్' విధానాన్ని నా ప్రభుత్వం తీసుకొచ్చింది. 'అంత్యోదయ పథకం' క్రింద గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖచే దేశవ్యాప్తంగా బాగా అభివృద్ధి చెందిన 83 పంచాయతీలలో ఆంధ్రప్రదేశ్‌లోని 33 గ్రామ పంచాయతీలను గుర్తించినందుకు మేము గర్విస్తున్నాం. జాతీయ రూర్బన్ మిషన్ క్రింద మైదాన ప్రాంత కేటగిరీలో ఆంధ్రప్రదేశ్‌కు ఉత్తమ పనితీరును ప్రదర్శిస్తున్న రాష్ట్రంగా అవార్డును ఇచ్చింది.

82. నా ప్రభుత్వం రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాలలో నివసిస్తున్న ప్రజలకు త్రాగునీటిని సమకూర్చడం కోసం అత్యంత ప్రాధాన్యతను ఇచ్చింది. 2014-17 కాలంలో అనేక పథకాల క్రింద 6197 జనావాసాలకు వర్తింపు చేయడమయింది. 2017-18 కాలంలో వర్తింపు కోసం లక్ష్యంగా ఉన్న 1047 జనావాసాలకుగాను ఇప్పటివరకు 830

జనావాసాలను వర్తింపులోకి తేవడమయింది. శ్రీకాకుళం, ప్రకాశం జిల్లాలలోని కిడ్నీ ప్రభావిత ప్రాంతాలతోపాటుగా 850 సమస్యాత్మక జనావాసాలకు హబ్, స్పోక్ మోడల్ ద్వారా రివర్స్ అస్మోసిస్ ప్లాంట్స్‌తో వర్తింపు చేయాలని కార్యక్రమాన్ని రూపొందించడమయింది.

83. నా ప్రభుత్వం అన్ని కుటుంబాలకు నీటి కుళాయి కనెక్షన్ల ద్వారా 70 ఎల్‌పిసిడిల త్రాగునీటిని సరఫరా చేయాలనే ఉద్దేశంతో ఆంధ్రప్రదేశ్ త్రాగునీటి సరఫరా కార్పొరేషనును ఏర్పాటు చేసింది.

84. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 5000 పైగా జనాభా కలిగిన 1340 గ్రామ పంచాయతీలలో 2366 కి.మీ.ల పొడవున భూగర్భ డ్రైనేజీ నిర్మించాలని నా ప్రభుత్వం ప్రతిపాదించింది.

85. ఎంజిఎన్ఆర్ఇజిఎస్ కార్యక్రమాన్ని అమలు చేయడంలో రాష్ట్రం క్రియాశీలకంగా ఉంది. విభజనకు ముందు 472 గ్రామ పంచాయతీల భవనాలకు గాను గత 3 సంవత్సరాల కాలంలో 1628 గ్రామ పంచాయతీ భవనాలను పూర్తి చేయడమయింది. 3628 అంగన్‌వాడి భవనాలను పూర్తి చేయడమయింది. 3559 భవనాలు పురోగతిలో ఉన్నాయి. అదేవిధంగా, 2014 సంవత్సరానికి పూర్వం ఎంజిఎన్ఆర్ఇజిఎస్ క్రింద 31 మండల భవనాలను మాత్రమే నిర్మించగా, 2014, జూన్ తర్వాత 346 భవనాలను నిర్మించడమయింది. 2014 సంవత్సరానికి ముందు ఎంజిఎన్ఆర్ఇజిఎస్ క్రింద 1112 కి.మీ. సిసి రోడ్లను నిర్మించగా, విభజన తర్వాత ఇప్పటివరకు 15951 కి.మీ. సిసి రోడ్లను పూర్తి చేయగా, 3150 కి.మీ. పొడవు గల రోడ్లు పురోగతిలో ఉన్నవి.

**86. గృహ నిర్మాణం - అందరికీ ఆవాసాలు :**

నా ప్రభుత్వం అర్హత గల కుటుంబాలన్నింటికీ పక్కా గృహాలు నిర్మించడానికి అత్యంత ప్రాముఖ్యతనిస్తున్నది. సుమారు రూ.50,000 కోట్ల వ్యయంతో 19 లక్షల గృహాలను నా ప్రభుత్వం నిర్మిస్తున్నది. 2019, మార్చి నాటికి పిఎంఏవై, ఎన్‌టిఆర్ నగర పథకం క్రింద పట్టణ ప్రాంతాలలో 5 లక్షల గృహాలను మరియు పట్టణ ఎన్‌టిఆర్

గృహనిర్మాణ బిఎల్‌సి క్రింద 1.34 లక్షల గృహాలను అప్పగించాలని నిర్దేశించడమయింది. 2018, జూన్ నాటికి 2.5 లక్షల గ్రామీణ గృహాలను, 2019, జనవరి నాటికి 5.10 లక్షల గ్రామీణ గృహాలను పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకోవడమయింది. అంతేగాక, మునుపటి గృహనిర్మాణ పథకానికి సంబంధించిన 4.42 లక్షల గృహాలను 2019, మార్చి నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకోవడమయింది. ఎన్‌టిఆర్ గ్రామీణ గృహనిర్మాణం మరియు ఎన్‌టిఆర్ పట్టణ గృహనిర్మాణం రెండింటి క్రింద అత్యధిక యూనిట్ వ్యయాన్ని నా ప్రభుత్వం సమకూర్చింది.

## స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ - ఆత్మ గౌరవం :

87. రాష్ట్రంలో పరిశుభ్రత, పచ్ఛదనాన్ని సాధించే నిమిత్తం ఆంధ్రప్రదేశ్ అర్థవంతమైన అడుగులు వేస్తున్నది. 2018లో యావత్ గ్రామీణ ఆంధ్రప్రదేశ్‌ను బహిరంగ మల విసర్జనరహితంగా (ఓడిఎఫ్) ప్రకటించడానికి గ్రామీణ ప్రాంతాలకు ఓడిఎఫ్ కార్యాచరణ ప్రణాళికను రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించింది. గత ఒక సంవత్సరంలో మేము 36 శాతం గ్రామీణ కుటుంబాలకు వర్తింపు చేయడం నుండి ఇప్పటికి 80 శాతం కుటుంబాలకు పైగా వర్తింపు చేయడానికి చేరుకున్నాం. రాష్ట్రంలోని 12,854 గ్రామ పంచాయతీలకుగాను 6311 గ్రామ పంచాయతీలను ఓడిఎఫ్‌గా ప్రకటించడమయింది. కాగా, పశ్చిమ గోదావరి, ఎస్‌పిఎస్ నెల్లూరు, కృష్ణా, తూర్పు గోదావరి, ప్రకాశం, గుంటూరు వంటి ఆరు జిల్లాలను ఓడిఎఫ్ జిల్లాలుగా ప్రకటించడమయింది.

88. 110 పట్టణ స్థానిక సంస్థలన్నింటినీ 2016, అక్టోబరు 2వ తేదీన ఓడిఎఫ్‌గా ప్రకటించి, కేంద్ర నాణ్యత మండలి ధృవీకరించింది. ఓడిఎఫ్‌లో చేసిన చెప్పుకోదగిన పురోగతి స్ఫూర్తితో కంపోస్టు, డంగ్, ఉబరైజేషన్, ప్రచారాలపై దృష్టి పెట్టడం ద్వారా నా ప్రభుత్వం తదుపరి దశ ఓడిఎఫ్+ కు చేరింది. మునిసిపల్ ఘన వ్యర్థాలను నిర్వహించడానికి రోజుకు 5191 టన్నుల వ్యర్థాలను నిర్వహించడానికి పిపిపి పద్ధతిలో వ్యర్థాల నుండి ఇంధనాన్ని తయారు చేసే 10 ప్రాజెక్టులకు రాష్ట్ర ప్రభుత్వం అప్పగించింది.

## సమాచార సాంకేతికత మరియు రియల్ టైం గవర్నెన్స్ :

89. వినూత్న, ఎలక్ట్రానిక్స్, ఐటి మరియు రియల్ టైం ఇ-గవర్నెన్స్‌ను ప్రోత్సహించడం ద్వారా ఆంధ్రప్రదేశ్‌ను డిజిటల్ ఆంధ్రప్రదేశ్‌గా మరియు ప్రపంచ ప్రఖ్యాతిగల విజ్ఞాన సమాజంగా తీర్చిదిద్దడానికి నా ప్రభుత్వం ఒక మార్గదర్శిని రూపొందించింది. హెచ్‌సిఎల్ టెక్నాలజీస్ లిమిటెడ్, కాండ్యుయంట్ బిజినెస్ సర్వీసెస్ ఇండియా, ఎఎస్ఎస్ఆర్ కన్సల్టెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్, ఫ్రాంక్లిన్ టెంప్లాటిన్ ఇన్వెస్టుమెంట్స్, మునోత్ ఇండస్ట్రీస్ వంటి ఐటి రంగంలో పేరుగాంచిన సంస్థలను ఆకర్షించడానికి పటిష్ఠమైన, విధాన ఆధారిత నేపథ్యం తోడ్పడింది. 1,00,000 ఐటి ఉద్యోగాలు కల్పించడానికి 2 బిలియన్ యుఎస్‌డి విలువగల పెట్టుబడులను తేవడానికి, రాష్ట్రంలో ఐటి రంగం కోసం ఒక దార్శనికతను ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చేసింది. ఎలక్ట్రానిక్ రంగంలో 5 బిలియన్ యుఎస్‌డి విలువగల పెట్టుబడులు తేవాలని, ఎలక్ట్రానిక్ రంగంలో 2,00,000 ఉద్యోగాలు కల్పించాలని కూడా భావించడమయింది. ఫాక్స్‌కోన్, రిలయన్స్, జియో మరియు సెల్‌కాన్ వంటి కంపెనీలతో ఒక హార్డ్‌వేర్ హబ్‌ను నా ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నది.

90. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ నుండి నా ప్రభుత్వం 23,393 కొత్త ఉద్యోగాలను సృష్టిస్తూ 355 ఐటి, ఐటి అనుబంధ సంస్థలను చేర్చింది. కాగా, 2014, జూన్ నాటికి ఐటి రంగంలో 132 సంస్థలు మాత్రమే ఉన్నాయి. మొత్తంమీద, ఈ రోజు వరకు ఐఓటి, ఆరోగ్య సంరక్షణ, వ్యవసాయ, డేటాసైన్స్, ఫిన్‌టెక్ వంటి వివిధ వర్ధమాన రంగాలలో 159 అంకుర పరిశ్రమలను తీసుకొనిరావడమయింది.

91. 2017-18 విద్యా సంవత్సరంలో రాష్ట్రంలోని 222 కళాశాలలు ఆంధ్రప్రదేశ్ సమాచార టెక్నాలజీ అకాడమీ వద్ద నమోదు చేసుకున్నాయి. సాఫ్ట్ స్కిల్స్‌తో 5703 మంది విద్యార్థులకు, హ్యాక్‌థాన్ ద్వారా బ్లాక్ చైన్ టెక్నాలజీలో 2306 మందికి, ఆప్టిట్యూడ్, రీజనింగ్‌లో 2781 మందికి, యానిమేషన్‌లో 935 మందికి, ఒరాకిల్

టెక్నాలజీలో 613 మందికి, ఐబిఎం క్లౌడ్ అప్లికేషన్లలో 517 మందికి, ఎన్ఐ ల్యాబ్ వ్యూ ఐఓటి టెక్నాలజీలో 224 మందికి, ఎస్ఎపి కోర్సులలో 163 మందికి శిక్షణ ఇవ్వడమయింది.

92. దాదాపు 1.35 కోట్ల కుటుంబాలు మరియు 4.35 కోట్ల పౌరులపై సవివర సామాజిక ఆర్థిక సమాచారం కోసం ప్రజా సాధికార సర్వే (లేదా స్మార్ట్ పల్స్ సర్వే) ను నిర్వహించింది. ఈ సమాచారాన్ని ఏకైక వాస్తవ వనరుగా అభివృద్ధి పరుస్తున్న 'పీపుల్స్ హబ్'తో సమన్వయపరచడమవుతున్నది. అంతిమంగా రాష్ట్రంలోని ప్రజలందరికి ఒక 'విశిష్ట రికార్డు' ను సృష్టిస్తుంది. అదేమాదిరిగా, సంక్షేమ పథకాలలో లొసుగులను అరికట్టడానికి మరియు ప్రయోజనాలు లక్షిత జనాభాకు చేరుకునేలా చూడటానికి రాష్ట్రానికి తలమానికంగా ఉన్న ఐటి, మొబైలు టెక్నాలజీలను వినియోగించుకుంటూ రాష్ట్రంలోని భూమి, అటవీ, రాష్ట్ర నదీపరివాహక పర్యావరణ వ్యవస్థల విశిష్టమయిన రికార్డును "ల్యాండ్ హబ్"గా అభివృద్ధిపరచడమవుతున్నది.

93. ఈ తరహా వాటిలో దేశంలోనే మొదటిదిగా, ప్రమాణాల ఆధారిత ఎంటర్‌ప్రైజ్ ఆర్కిటెక్చర్ ఆధారంగా, నా ప్రభుత్వం ఇ-ప్రగతి ఐటి ప్రాజెక్టును అమలుపరుస్తున్నది. దీనిని అంతర్, అంతర్గత శాఖాపరమైన ప్రక్రియనంతటిని ఆన్‌లైన్‌లోకి తీసుకొనిరావడానికి, అంతిమంగా నా ప్రభుత్వం కాగితరహిత వ్యవస్థగా రూపాంతరం చెందడానికి ఉద్దేశించడమయింది.

94. 'ప్రజలే ముందు' అనే లక్ష్యంతో, సంతోషం సూచిక 80 శాతానికి దారితీసేలా 'అవాంతరాలు లేని, ఘర్షణరహిత' రియల్ టైం గవర్నెన్స్‌ను సమకూర్చడానికి ఆంధ్రప్రదేశ్ సచివాలయంలో ఒక రియల్ టైం గవర్నెన్స్ రాష్ట్ర కేంద్రం (ఆర్‌టిజిసి)ను నెలకొల్పడం జరిగింది. ఇది ఈ తరహా వాటిలో మొదటిది. అధునాతన సాంకేతిక విజ్ఞాన ప్రమేయం, భారీ సమాచారం విశ్లేషణల సహాయంతో విశిష్టమయిన సమాచార ఆధారిత నిర్ణయాలను తీసుకొనిరావడానికి ఆర్‌టిజిసి ప్రభుత్వానికి వీలుకల్పిస్తున్నది. రియల్ టైం

గవర్నెన్స్ (ఆర్‌టిజి), కమాండ్ కంట్రోల్ సెంటర్ (సిసిసి) వద్ద ఆసియాలోనే అతిపెద్ద వీడియో కాన్ఫరెన్సు హాలును నెలకొల్పడమయింది. ఇది సమీక్షించడాన్ని, పర్యవేక్షించడాన్ని క్షేత్ర సిబ్బందికి తక్షణమే ఆదేశాలను పంపడాన్ని మెరుగుపరచింది. 13 జిల్లాల కేంద్రాలలో సచివాలయం వద్ద ఉన్న సెంట్రల్ హబ్‌లో కోర్ టీం పీపుల్స్ హబ్, ఏపి ఫైబర్ గ్రిడ్, ఏపి కంటెంట్, ఏపి టవర్స్, ఏపి డ్రోన్స్, ఏపి వర్చువల్ క్లాసెస్ కార్పొరేషన్స్ నిర్వహణలను పర్యవేక్షిస్తుంది. అంతేగాక, ఆర్‌టిజిసి రియల్ టైం ప్రాతిపదికపై ప్రభుత్వం చేసిన కృషికి సంబంధించి ప్రజలతో క్రియాశీలకంగా వుండటానికి ప్రత్యేకంగా ఉద్దేశించిన సోషల్ మీడియా టీంను కూడా కలిగి ఉంటుంది. గౌరవ భారత రాష్ట్రపతి, ముఖ్య నిర్వహణాధికారి స్థాయి కార్పొరేట్ అధిపతులు కేంద్రాన్ని సందర్శించి, ఈ చొరవకు రాష్ట్రాన్ని ప్రశంసించారు.

95. వివిధ ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల నుండి స్వతంత్ర సమాచారాన్ని పొందడానికి దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించనటువంటి అతి పెద్ద 'కాల్ సెంటర్'ను నా ప్రభుత్వం నెలకొల్పింది. పరిష్కార వేదిక అని పిలిచే కాల్ సెంటర్ 1100 ఒక సిటిజన్ ఎక్స్‌పీరియన్స్ మేనేజ్‌మెంట్ సెంటర్‌గా ఉంది. ఇందులో 2000 కంటే ఎక్కువ మంది రేయింబవళ్లూ మూడు భాషలలో రోజువారీ ప్రాతిపదికన పౌరులు చెప్పేది వింటూ పరస్పరం సంభాషిస్తారు. అంతేగాక, పరిపాలనకు సకాలంలో సమాచారం సమకూర్చడం కోసం అదనంగా డ్రోన్‌లను వినియోగించాలని నా ప్రభుత్వం ప్రణాళిక చేస్తున్నది. ప్రయోగాత్మక కేసుల వినియోగంతో రాష్ట్రాన్ని హైటెక్ కేంద్రంగా మార్చాలనే దార్శనికతతో కృత్రిమ మేథ, సైబర్ సెక్యూరిటీ ఫోరెన్సిక్, ఐఓటి, పారిశ్రామిక ఐఓటి మరియు ఫిన్‌టెక్ వంటి నూతనంగా ఆవిర్భవిస్తున్న సాంకేతిక విజ్ఞానాల మరియు ప్రపంచ ప్రామాణిక సాధనాలను వినియోగించే లక్ష్యం పై నా ప్రభుత్వం దృష్టిసారిస్తుంది. ఆ ప్రకారంగా, బ్లాక్ చైన్ టెక్నాలజీని 2 శాఖలలో ప్రదర్శించిన రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ దేశంలో మొదటి రాష్ట్రంగా ఉన్నది. మొత్తం పరిపాలనకు దీనిని విస్తరించాలని ప్రణాళిక చేస్తున్నది. అదేరీతిగా, రాష్ట్రాన్ని ఎలక్ట్రిక్ వాహనాల పర్యావరణ వ్యవస్థగా అభివృద్ధి చేయడానికి ఒక ఎలక్ట్రిక్ వాహన (ఇవి) విధానాన్ని తీసుకువస్తూ నా ప్రభుత్వం సరైన మార్గంలో ఉన్నది.

96. ప్రభుత్వ యంత్రాంగంలో ప్రభుత్వ అధికారులు బలమైన ఇరుసులుగా ఉన్నారు. పౌరుడు అత్యంత సంతోషంగా ఉండే విజ్ఞాన సమాజాన్ని సాధించడానికి వారి సామర్థ్యం కీలకంగా ఉన్నది. సాంకేతికత ద్వారా ఉద్యోగి ఉత్పాదకతను మరియు సామర్థ్యాన్ని మెరుగుపరచడం ప్రభుత్వం యొక్క అభివృద్ధి వ్యూహానికి మరొక పదునైన ఆయుధంగా ఉన్నది. ఈ లక్ష్యాన్ని సాధించడానికి కాగిత రహిత పాలనలో దేశానికి మార్గదర్శకం కావడానికి రాష్ట్ర వ్యాపితంగా ఇ-ఆఫీస్‌ను అమలు చేయడానికి నా ప్రభుత్వం నిబద్ధత కలిగివున్నది. రాష్ట్రంలోని అన్ని కార్యాలయాలలో బయోమెట్రిక్ హాజరును అమలు చేయడం జరుగుతున్నది. త్వరలోనే భౌతిక హాజరు పట్టీని మేము పూర్తిగా తొలగిస్తాం. బయోమెట్రిక్ హాజరు ఫలితంగా, ఉద్యోగులలో సమయపాలనను సాధించడమయింది. ఇ-హైవేగా ముఖ్యమైన ఇంటర్నెట్‌ను అందించడానికి రాష్ట్ర వ్యాపితంగా హైస్పీడ్ ఏరియల్ ఆప్టికల్ నెట్‌వర్క్‌ను అందించిన తొలి రాష్ట్రం ఆంధ్రప్రదేశ్. రూ.149/- సరసమైన ధరతో పౌరులకు టెలిఫోన్, ఇంటర్‌నెట్ మరియు టివి ఛానల్స్ సేవలను అందిస్తూ, దేశంలోనే మూడు సేవలను అందిస్తున్న మొదటి రాష్ట్రంగా కూడా రాష్ట్రం విశిష్టతను కలిగివున్నది. ఏపి ఫైబర్ ఆప్టిక్ నెట్‌వర్క్ 1.75 లక్షల కుటుంబాలు, సంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలను విజయవంతంగా డిజిటల్ సమాజానికి జోడించింది. 2018-19 సంవత్సర కాలంలో 10 మిలియన్ కుటుంబాలు మరియు 12,000 గ్రామ పంచాయతీలను అనుసంధానం చేయాలని లక్ష్యంగా చేసుకోవడమయింది. 2000 మారుమూల ప్రాంతాలకు సమాచార అనుసంధానతను ఏర్పాటు చేయడానికి ఏపి ఫైబర్ గూగుల్ ఎక్స్‌తో ఒప్పందం చేసుకున్నది. రాష్ట్ర వ్యాపిత నిఘా నెట్‌వర్క్ పై 20,000 కెమెరాలను ఏర్పాటు చేయడం ద్వారా ఏపి ఫైబర్ గ్రిడ్ నిఘా ప్రాజెక్టును కూడా చేపట్టింది.

**ఇంధన భద్రత :**

97. కేంద్ర ప్రభుత్వం యొక్క 'అందరికీ విద్యుత్తు' కార్యక్రమం అమలు కోసం దేశంలో ఎంపిక చేసిన మొదటి 3 రాష్ట్రాలలో ఆంధ్రప్రదేశ్ ఒకటి. అన్ని గృహాలు, వాణిజ్య మరియు పారిశ్రామిక వినియోగదారులకు నాణ్యమైన, విశ్వసనీయమైన మరియు అందుబాటులో విద్యుత్తును 24X7 మరియు వ్యవసాయ వినియోగదారులకు 7 గంటల విద్యుత్తును సరఫరా చేయడం ఈ కార్యక్రమ లక్ష్యం.

98. 2014, జూన్‌లో రాష్ట్ర ఏర్పాటు సమయంలో రాష్ట్రం తీవ్రమైన విద్యుత్తు లోటు (రోజుకు 22 మిలియన్ యూనిట్లు) ను ఎదుర్కొన్నది. ప్రభుత్వం చేపట్టిన అనేక చర్యల కారణంగా విద్యుత్తు లోటును శూన్యానికి తగ్గించి, విద్యుత్తు లోటు రాష్ట్రం నుండి ప్రస్తుతం విద్యుత్తు మిగులు రాష్ట్రంగా మారింది. వ్యవసాయ వినియోగదారులందరికీ 7 గంటల ఉచిత విద్యుత్తును సరఫరా చేయడం జరుగుతున్నది. గ్రామీణ ప్రాంతాలకు కూడా 24X7 విద్యుత్తు సరఫరాను విస్తరించడమయింది.

99. గత మూడున్నర సంవత్సరాల కాలంలో రాష్ట్రంలో స్థాపిత సామర్థ్యం రెట్టింపయింది. ఇది 8307 మెగావాట్ల నుండి 17520 మెగావాట్లకు పెరిగింది. ఈ కాలంలో ఏపి జెన్‌కో 1650 మెగావాట్లను జోడించింది. కృష్ణపట్నం క్రిటికల్ థర్మల్ విద్యుత్ కేంద్రం మరియు నాగార్జునసాగర్ టెయిల్‌పాండ్ జల విద్యుత్తు కేంద్రం ప్రారంభమయ్యాయి.

100. ఇంధన వినియోగం 2013-14లో 43,810 మిలియన్ యూనిట్ల నుండి 2016-17 సంవత్సర కాలంలో 55,160 మిలియన్ యూనిట్లకు పెరిగి వార్షికంగా 8.7 శాతం పెరుగుదల నమోదయింది. ఈ కాలంలో తలసరి విద్యుత్తు వినియోగం 957 యూనిట్ల నుండి 1101 యూనిట్లకు పెరిగింది. కుటుంబాలన్నింటికీ విద్యుత్ సౌకర్యం కల్పించడంలో దేశంలో ఆంధ్రప్రదేశ్ 3వ రాష్ట్రంగా ఉన్నది. 16.98 లక్షల వ్యవసాయ పంపు సెట్లకు విద్యుత్తును కల్పించడమయింది. 2014, జూన్ నుండి రవాణా మరియు పంపిణీ రంగాలలో రూ.9235 కోట్ల వాస్తవ పెట్టుబడులను పెట్టడమయింది.

101. కర్బన ఉద్గారాలను తగ్గించి విస్తారంగా ఉన్న పర్యావరణహిత ఇంధన సామర్థ్యాన్ని వినియోగించుకొని పునఃస్థాపక ప్రత్యేకించి సౌర మరియు పవన విద్యుత్తును పెద్ద ఎత్తున రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నది. పునర్ ఉత్పాదక ఇంధన రంగంలో పెట్టుబడులను ఆకర్షించడానికి 2015 సంవత్సర కాలంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నూతన పవన మరియు సౌర విధానాలను ప్రకటించి, ఇంధన భద్రతను

కల్పిస్తున్నది. 2022 నాటికి 10,000 మెగావాట్ల సౌర మరియు 8000 మెగావాట్ల పవన విద్యుత్తును జోడించాలని ప్రణాళిక చేయడమయింది. ప్రోత్సాహం ఫలితంగా 3819 మెగావాట్ల పవన మరియు 2144 మెగావాట్ల సౌర విద్యుత్తు కలుపుకొని రాష్ట్రంలో పునర్ఉత్పాదక సంచిత ఇంధన సామర్ధ్యం 6533 మెగావాట్లకు చేరుకుంది. పునరుత్పాదక ఇంధన వనరుల ద్వారా 2013-14 సంవత్సర కాలంలో రాష్ట్రానికి కేవలం 3 శాతం రాగా ప్రస్తుత సంవత్సరం 19.75 శాతం వచ్చింది.

102. కేంద్ర ప్రభుత్వ నూతన మరియు పునరుత్పాదక ఇంధన మంత్రిత్వ శాఖ సహాయంతో 4000 మెగావాట్ల సామర్ధ్యంతో కర్నూలు, అనంతపురము మరియు కడప వద్ద నా ప్రభుత్వం 4 అల్ట్రా-మెగా సౌర పార్కులను చేపట్టింది. 1000 మెగావాట్ల సామర్ధ్యంతో, ప్రపంచంలోనే అతిపెద్ద సౌర పార్కును కర్నూలులో ప్రారంభించడమయింది. రాష్ట్రంలో నూతన వ్యవసాయ కనెక్షన్ల కోసం రాష్ట్రం సౌర విద్యుత్తు పంప్‌సెట్లను కూడా ప్రోత్సహిస్తున్నది. కేంద్ర ప్రభుత్వం మరియు డిస్కంల నుండి 89 శాతం వాటాతో ఇప్పటికే 18,045 సౌర పంపుసెట్లను ప్రారంభించడమయింది. ఇది రైతులు పగటి పూట విద్యుత్తు సరఫరాను వినియోగించుకోవడానికి వీలుకల్పిస్తుంది.

103. 2014, జూన్ నుండి పునరుత్పాదక ఇంధన రంగంలో రాష్ట్రంలో దాదాపు 30,000 కోట్ల పెట్టుబడులను పెట్టడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం యొక్క ప్రోత్సాహక విధానాల కారణంగా ప్రఖ్యాత పవన విద్యుత్తు ఉత్పత్తిదారులు తమ యొక్క తయారీ కేంద్రాలను రాష్ట్రంలో ఏర్పాటు చేశారు.

104. రాష్ట్రం ఇంధన పరిరక్షణ మరియు సామర్ధ్య చర్యలను పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తున్నది. ఈ పథకాల క్రింద గృహాలకు 2.17 కోట్ల ఎల్ఇడి బల్బులను పంపిణీ చేయడమయింది. పట్టణ స్థానిక సంస్థలలో ఇంధన సమర్ధత గల 6.18 లక్షల వీధి దీపాలను పునఃస్థాపన చేయడమయింది. 2.63 లక్షల ఇంధన సమర్థ ఫ్యాన్‌లు మరియు

గృహాలకు 72,639 ఇంధన సమర్థ ట్యూబ్‌లైట్‌లను పంపిణీ చేయడమయింది. 12,207 ఐఎస్‌ఐ యేతర పంపుసెట్లను ఇంధన సమర్థ ఐఎస్‌ఐ పంపుసెట్లతో పునఃస్థాపన చేయడమయింది. ఈ సంవత్సరంలో ఒక లక్ష అసమర్థ పంపుసెట్ల స్థానంలో ఇంధన సమర్థత గల ఐఎస్‌ఐ పంపుసెట్లను పునఃస్థాపన చేయాలని ప్రతిపాదించడమయింది.

105. ప్రపంచ బ్యాంకుచే ఇంధన సమర్థ కార్యకలాపాలలో రాష్ట్రం 1వ ర్యాంకు పొంది, కేంద్ర ప్రభుత్వ విద్యుత్తు మంత్రిత్వ శాఖ మరియు ఎనర్జీ ఎఫీషియన్సీ సర్వీసుల బ్యూరో ఏర్పాటు చేసిన దాదాపు అన్ని అవార్డులను సొంతం చేసుకున్నది. రవాణా, పంపిణీ నష్టాలను 2013-14లో 13.91 శాతం నుండి 2017, డిసెంబరు నాటికి 9.80 శాతానికి తగ్గించడమయింది. ఆంధ్రప్రదేశ్ దేశంలోనే అతి తక్కువ రవాణా మరియు పంపిణీ నష్టాలను కలిగివున్నది. రవాణా మరియు పంపిణీ నష్టాలను దాదాపు 5-6 శాతానికి తేవాలని ప్రణాళిక చేయడమయింది.

106. ఎస్ఇసిఐ మరియు ప్రపంచ బ్యాంకు సహాయంతో 160 మెగావాట్ల ఇంధన నిల్వతో పవన సౌర హైబ్రిడ్ ప్రాజెక్టును కూడా రాష్ట్రం చేపట్టింది. ఈ "ఇంధన నిల్వతో పవన సౌర హైబ్రిడ్ ప్రాజెక్టు" ప్రపంచంలోనే అతి పెద్దది. దీనిని 2019 మధ్యకాలం నాటికి పూర్తి చేయడమవుతుంది. ఎపి ఫైబర్ నెట్ కనెక్టివిటీని వినియోగిస్తున్న వినియోగదారులందరికీ రాష్ట్రం స్మార్ట్ మీటర్లను సమకూరుస్తున్నది మరియు వినియోగదారులకు త్వరలోనే టైమ్ ఆఫ్ డే (టిఓడి) టారిఫ్‌ను కూడా ప్రవేశపెట్టనున్నది.

**నూతన రాజధాని మరియు పట్టణ మౌలిక సౌకర్యాలు :**

107. ఒక్కో కుటుంబం నెలకు రూ.10,000 సంపాదించాలనే మా ప్రయత్నంలో భాగంగా రాష్ట్రంలోని పట్టణ ప్రాంతాలలో ఉన్న 5.22 లక్షల స్వయం సహాయక బృందాల మహిళలకు రూ.2152 కోట్ల ఆర్థిక సహాయాన్ని సమకూర్చడమయింది. పట్టణ స్థానిక ప్రాంతాలలోని బలహీన వర్గాల వారికి పరిశుభ్రమైన సబ్సిడీ ఆహారాన్ని అందించే

ఉద్దేశంతో 14 మునిసిపల్ కార్పొరేషన్లు మరియు 4 పురపాలక సంఘాలలో 203 అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేయాలని నా ప్రభుత్వం ప్రతిపాదించింది. ఇప్పటికే 3 అన్న క్యాంటీన్లను ఏర్పాటు చేయడమయింది. ప్రైవేటు పాఠశాలల్లో అభ్యసిస్తున్న వారితో పోటీపడే విధంగా వారిని తయారు చేయడానికి పేద మరియు అణగారిన వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించే క్రమంలో మునిసిపల్ పాఠశాలలో విద్య మరియు మౌలిక సౌకర్యాలను నా ప్రభుత్వం పటిష్టపరుస్తున్నది.

108. ఆసియా మౌలిక సౌకర్యాల పెట్టుబడి బ్యాంకు సహాయంతో 42 అమృత-యేతర స్థానిక సంస్థలలో మౌలిక సౌకర్యాలను సమకూర్చడానికి రూ.4189 కోట్ల మూలధన పరివ్యయంతో నా ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ పట్టణ నీటి సరఫరా మరియు సెప్టేజ్ నిర్వహణ మరియు అభివృద్ధి ప్రాజెక్టు (ఎపియుడబ్ల్యుఎస్ఎస్ఎంఐపి) ను చేపట్టింది.

109. రాష్ట్రంలోని మొత్తం 110 పట్టణ స్థానిక సంస్థలలో నీటి సరఫరా, మురుగునీరు, వరదనీరు, రహదారులు, ఘన వ్యర్ధ పదార్థాల నిర్వహణ, పార్కులు మరియు హరిత ప్రదేశాల వంటి గుర్తించిన కీలకమైన ప్రదర్శక సూచికలలో సర్వీసు స్థాయి బెంచ్ మార్కులను సాధించడం కోసం రూ. 10,742 కోట్ల మూల ధన పరివ్యయంతో నా ప్రభుత్వం ఒక కీలకమైన మౌలిక సౌకర్యాల పెట్టుబడి ప్రణాళికను రూపొందించింది.

110. అమరావతి అభివృద్ధి సవాలుతో కూడిన ప్రయాణంలో నా ప్రభుత్వం సాధించిన విజయాలు అద్భుతం. 38 నెలల స్వల్పకాలంలోనే తిరుగులేని వేగాన్ని అందుకున్నది. ప్రపంచ ఉత్తమ మౌలిక సౌకర్యాలు మరియు ప్రజలు, పెట్టుబడిదారుల ఉద్యోగాల గమ్యస్థానంగా ప్రజా రాజధానిగా అమరావతిని ఉద్దేశించడమయింది. అమరావతి ప్రణాళిక సూత్రాలు అత్యంత నివాసయోగ్యమైన, సమర్థమైన సుస్థిరమైన నీలి, హరిత నగరంగా ఉండే విధంగా ఉంటాయి. ప్రపంచంలోనే అమరావతి ఆనంద నగరంగా ఉంటుంది. ఈ నగరం అభివృద్ధి కీలకమైన నిర్మాణ దశలోకి ప్రవేశించింది.

111. వినూత్నమైన మరియు న్యాయోచితమైన భూ సమీకరణ పథకం ప్రపంచ వ్యాపితంగా సంపూర్ణ అధ్యయన అంశంగా మారింది. 27,315 మంది రైతుల నుండి స్వచ్ఛందంగా నేటి వరకు 33,556 ఎకరాలను సమీకరించడమయింది. 24,383 ఎల్‌పిఎస్ రైతులకు 60,115 ప్లాట్ల సంఖ్యను పునర్ కేటాయించడం ద్వారా నా ప్రభుత్వం తన కర్తవ్యాన్ని నెరవేర్చింది. అందులో, 35,493 నివాస, 24,622 వాణిజ్య ప్లాట్లు ఉన్నాయి. భూమి లేని 20,996 కుటుంబాలకు కుటుంబంలో మహిళా సభ్యురాలి పేరుతో పింఛన్లను పంపిణీ చేయడం జరుగుతున్నదని చెప్పడానికి నేను సంతోషిస్తున్నాను.

112. 192 రోజుల రికార్డు సమయంలో అభివృద్ధి చేయడం ద్వారా సచివాలయం, శాసనసభ మరియు శాసనమండలిని అమరావతిలోని తాత్కాలిక ప్రభుత్వ కాంప్లెక్సుకు తరలించడం ద్వారా నా ప్రభుత్వం పరిపాలనను ప్రజల ముంగిటకు తీసుకువచ్చింది. భవిష్యత్తులో 'గుంతలు త్రవ్వరాదు' అనే విధంగా నీటి సరఫరా, మురుగునీరు పారుదల విద్యుత్తు, టెలికాం కేబుల్స్ కోసం గొట్టాలను వేయడం వంటివి, రోడ్లు మరియు ఇతర సౌకర్యాలతో నగర అభివృద్ధి మౌలిక సౌకర్యాలను ఏకీకృతం చేయడమయింది. టైర్-1, ఎల్‌పిఎస్ మౌలిక సౌకర్యాలు మరియు అమరావతి ప్రభుత్వ కార్యాలయాల సముదాయంతో కూడిన మౌలిక సౌకర్యాల కోసం ఈ తేదీ నాటికి అంచనా వేసిన మొత్తం వ్యయం రూ. 45253 కోట్లుగా ఉన్నది. అందులో 74 శాతానికి ఇప్పటికే టెండర్లను పిలవడమయింది. 42 శాతం అమలులో ఉన్నది. 26 శాతం సవివరమైన ప్రాజెక్టు నివేదిక దశలో ఉన్నది.

113. 1375 ఎకరాల విస్తీర్ణంలో అమరావతి ప్రభుత్వ భవన సముదాయం, శాసనసభ, శాసనమండలి, హైకోర్టు, రాజ్ భవన్, సచివాలయం, శాఖాధిపతుల భవనాలు, ప్రభుత్వ గృహాలతో రాష్ట్ర పరిపాలన మరియు పాలనకు కేంద్రంగా ఉంటుంది. సూక్ష్మ వాతావరణ పరిస్థితులు నీలి హరిత సమన్వయం, పర్యావరణ హిత, మోటారు రహిత రవాణా, పర్యావరణ హరిత ఇంధనం, ఇంధనాన్ని ఆదా చేసే డిస్ట్రిక్ట్ కూలింగ్ సిస్టం మొదలైనటువంటి ప్రపంచ ఉత్తమ సుస్థిర ప్రణాళిక సూత్రాలతో ఏజిసి బృహత్ ప్రణాళికను అభివృద్ధి చేయడమయింది.

114. దాదాపు 8 లక్షల చ.అ.ల నిర్మిత విస్తీర్ణంతో దిగ్గజ ఆకృతి మరియు ప్రజలే కేంద్రంగా ఉండే విధానంతో శాసనసభ నిర్మాణమవుతున్నది. మొత్తం దాదాపు 15 లక్షల చ.అ.ల నిర్మిత విస్తీర్ణంతో చారిత్రక బుద్ధుని స్తూపం వాస్తు శైలి నుండి ప్రేరణతో హైకోర్టు సముదాయాన్ని రూపొందించడమయింది. 50 లక్షల చ.అ.లకు పైగా నిర్మిత విస్తీర్ణంతో సమీకృత సచివాలయాన్ని, శాఖాధిపతుల కార్యాలయాలను డిజైన్ చేయడమయింది. ఎంఎల్ఏలు, అఖిల భారత సర్వీసు అధికారులు, ఎన్‌జిఓలు, గెజిటెడ్ అధికారులు, నాల్గవ తరగతి ఉద్యోగుల కోసం 3840 యూనిట్ల అపార్ట్‌మెంట్ గృహాలు నిర్మాణంలో ఉన్నాయి.

115. అమరావతిని మొట్టమొదటి గ్రీన్ ఫీల్డ్ స్మార్ట్ సిటీగా ప్రకటించడమయింది. అమరావతి ఒక పరిపాలనా రాజధానిగా మాత్రమే కాకుండా ఒక అంతర్జాతీయ ఆర్థిక కేంద్రంగా కూడా భావించడమయింది. విఐటి, ఎస్ఆర్ఎం వంటి అగ్రశ్రేణి విశ్వవిద్యాలయాలు కొత్తగా నిర్మించినటువంటి తమ అమరావతి ప్రాంగణాలలో దాదాపు 1000 మంది విద్యార్థులతో ఇప్పటికే విద్యా సంవత్సరాన్ని ప్రారంభించాయి. అమృత వంటి ఇతర విశ్వవిద్యాలయాలు వచ్చే విద్యా సంవత్సరం నుండి ప్రారంభంకానున్నాయి. 2018లో సింగపూర్ కన్సార్టియంచే స్టార్టప్ ఏరియా మాస్టర్ డెవలప్‌మెంట్ ప్రారంభం కానుంది. 1220 కోట్ల రూపాయల అంచనా వేసిన పెట్టుబడితో పిపిపి ద్వారా ఎంఐసిఇ హబ్‌ను అభివృద్ధి చేయాలని ప్రణాళికను రూపొందించడమయింది.

116. నగరం అదే విధంగా రాజధాని ప్రాంతం, స్టార్టప్ ప్రాంతాభివృద్ధి మరియు సాంకేతిక సహాయం కోసం బృహత్ ప్రణాళికను రూపొందించడానికి సింగపూర్ ప్రభుత్వంతోను, పెట్టుబడి ప్రోత్సాహకం కోసం యుకె ప్రభుత్వంతోను, రవాణా ప్రణాళిక మరియు నగరానికి ఆర్థిక సహాయం కోసం జపాన్ ప్రభుత్వంతోను, నీటి స్థిరత్వం పై ఉత్తమ పద్ధతులను సమకూర్చేందుకు మరియు క్రియాశీలక నీలి-హరిత ప్రదేశాల (యాక్టివ్ బ్లూ-గ్రీన్ స్పేసెస్)ను ఏర్పాటు చేసేందుకు ఆస్ట్రేలియా ప్రభుత్వంతోనూ రాష్ట్ర ప్రభుత్వం భాగస్వామ్యం కలిగివుంది.

117. ప్రైవేటు పెట్టుబడికి అదనంగా రాష్ట్ర హరిత రాజధానికి సంబంధించిన ఆర్థిక వ్యవస్థకు చేయూతనిచ్చేందుకు ఆసక్తిని వ్యక్తపరుస్తున్నటువంటి ప్రవాస తెలుగువారి కోరిక మేరకు ఐటి రంగాన్ని అభివృద్ధి చేసేందుకు ఒక మిలియన్ చ.అ. నిర్మిత ప్రాంతంతో సిఆర్‌డిఎ ఒక ఐటి టవర్‌ను కూడా అభివృద్ధి చేస్తున్నది. ఆర్థికంగా బలహీన వర్గాల సంక్షేమం కోసం నా ప్రభుత్వం కట్టుబడి ఉంది మరియు అమరావతిలో 5,024 ఇడబ్ల్యుఎస్ గృహాలు మరియు 9,468 మధ్య ఆదాయ వర్గాల వారి గృహాలను నిర్మిస్తున్నది.

**విమానాశ్రయాలు, ఓడరేవులు, లాజిస్టిక్ పార్కులు, దేశీయ జలమార్గాలు, రోడ్లు మరియు భవనాలు :**

118. విజయవాడ, తిరుపతి మరియు విశాఖపట్టణం విమానాశ్రయాలు ప్రయాణీకుల రద్దీ విషయంలో దేశంలోనే అత్యధిక వృద్ధి కనబరచాయి. భోగాపురం, ఓర్వకల్లు, దగదర్తి, నాగార్జున సాగర్, దొనకొండలలోని కొత్త విమానాశ్రయ పనులు మరియు విజయవాడ, రాజమండ్రిలలోని విస్తరణ పనులు పురోగతిలో ఉన్నాయి.

119. పిపిపి విధానంలో రూ.2400 కోట్ల అంచనా వ్యయంతో 2700 ఎకరాల విస్తీర్ణంలో విజయనగరం జిల్లాలోని భోగాపురం వద్ద గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయాలను అభివృద్ధి చేయడానికై నూటికి నూరు శాతం ప్రభుత్వ స్వంతమైన ఎస్‌పివి భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయ సంస్థ లిమిటెడ్ (బిఐఎసిఎల్)ను ఏర్పాటు చేయడమయింది.

120. ఆంధ్రప్రదేశ్‌లో 14 గుర్తించబడిన ఓడరేవులున్నాయి. వాటిలో 4 స్వంత ఓడరేవులు, పోటీతో కూడిన ఆర్థిక పరిస్థితులలో సైతం 2016-17లో 130.6 మిలియన్ మెట్రిక్ టన్నుల సరకును ఆంధ్రప్రదేశ్ రవాణా చేసింది. 2018 ఆర్థిక సంవత్సరంలో భారతీయ ఓడరేవులలో రవాణా చేసిన మొత్తం సరకులో దాదాపు 13 శాతం

ఆంధ్రప్రదేశ్ రవాణా చేస్తుందని ఆశించడమయింది. ఇది గుజరాత్ మరియు మహారాష్ట్రల తరువాత ఆంధ్రప్రదేశ్ 3వ అత్యధిక రాష్ట్రంగా ఉంది. మచిలీపట్నం మరియు భావనపాడు ఓడరేవుల భూసమీకరణ మరియు భూ సేకరణ పనులను నా ప్రభుత్వం ప్రారంభించింది. శ్రీకాకుళం జిల్లాలోని భావనపాడు వద్ద గ్రీన్‌ఫీల్డ్ ఓడరేవు అభివృద్ధి అమలు మరియు నిర్వహణను అప్పగించేందుకు ఖరారు చేయడమయింది.

121. 2018లో ఓఎన్‌జిసి, ఆర్ఐఎల్ మరియు వేదాంత ద్వారా తీరప్రాంత చమురు మరియు సహజ గ్యాస్ అన్వేషణలో భారీ పెట్టుబడులను ఆశించడమవుతున్నది.

122. దేశీయ జల మార్గాల విషయంలో తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి మరియు కృష్ణాలలో మేము భూ సేకరణను వేగవంతం చేశాం.

123. రూ.7621 కోట్ల వ్యయంతో వివిధ పథకాల క్రింద గడచిన 3 సంవత్సరాల కాలంలో 10279 కి.మీ.ల రోడ్లను అభివృద్ధి చేయడం జరిగింది. మరియు 167 వంతెనలను నిర్మించడం జరిగింది. ఈ సంవత్సరంలో 2973 కి.మీ.ల మేరకు రోడ్డును వెడల్పు చేయడమయింది.

124. రద్దీ ఆధారంగా ప్రాధాన్యత ప్రాతిపదికపై అన్ని వాతావరణాలకు తట్టుకునే రోడ్లతో అన్ని జనావాసాలను అనుసంధానించాలని మరియు మండల ప్రధాన కార్యస్థానం నుండి మండల ప్రధాన కార్యస్థానానికి, మండల ప్రధాన కార్యస్థానం నుండి జిల్లా ప్రధాన కార్యస్థానానికి మరియు జిల్లా ప్రధాన కార్యస్థానం నుండి రాష్ట్ర రాజధానికి అనుసంధానిస్తూ రోడ్లను అభివృద్ధి చేయాలని ఉద్దేశించడమైనది. సముద్రపు ఓడరేవులు, విమానాశ్రయాలు, పారిశ్రామిక క్లస్టర్లు, సెజ్‌లు మొదలగు వాటికి కీలక అనుసంధానతను కల్పించే కొన్ని గుర్తించబడిన రోడ్లను రాష్ట్ర సమగ్ర ఆర్థికాభివృద్ధిని సాధించేందుకు వీలుగా సమీప జాతీయ రహదారుల వరకు నాలుగు వరుసలుగా విస్తరించాలని ప్రతిపాదించడమయింది. వెనుకబడిన అనంతపురమును అమరావతితో

అనుసంధానిస్తూ రాయలసీమ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడానికి రూ.25,000 కోట్ల ప్రాజెక్టు వ్యయంతో 557 కి.మీ మొత్తం పొడవు మేరకు కర్నూలు, కడపలను కలుపుతూ అమరావతి-అనంతపురం ఎక్స్‌ప్రెస్-వేను ప్రతిపాదించడమయింది. రోడ్డు మెరుగుదలలు మరియు వార్షిక నిర్వహణ ప్రణాళికల కోసం బహుళ వార్షిక రోలింగ్ కార్యక్రమాలను రూపొందించడానికి ఆటోమెటెడ్ డేటా ఉపయోగించడం ద్వారా కంప్యూటరీకరించిన రోడ్డు నిర్వహణ వ్యవస్థ (ఆర్ఎంఎస్)ను ఏర్పాటు చేయడమయింది.

125. రోడ్డు ప్రమాదాలలో మరణాలను తగ్గించడంపై ప్రభుత్వ నిబద్ధత ప్రకారం బ్లాక్ స్పాట్ మెరుగుదలలు, రాష్ట్ర రహదారులపై ప్రామాణికం కాని మలుపుకు జియొ మెట్రికల్ మెరుగుదలలు, జంక్షన్ మెరుగుదలలు, ఇరుకైన కల్వర్టులను విస్తరించడం వంటి పలు చర్యలు చేపట్టడమవుతున్నది. రోడ్డు ప్రమాదాల వలన సంభవించు మరణాలను తగ్గించేందుకు రానున్న 3 సంవత్సరాలకు కార్యాచరణ ప్రణాళికను రూపొందించడమయింది.

**పరిశ్రమలు మరియు పెట్టుబడులు - ఉద్యోగ కల్పన కోసం :**

126. **యువత-ఉజ్వల భవిష్యత్తు:** మా ప్రాధాన్యతాంశాలలో యువతకు ఉపాధికల్పించడం అనే అంశం అగ్రభాగాన ఉంది. ప్రైవేటు రంగంలో ఉపాధిని ప్రోత్సహిస్తూ వివిధ ప్రభుత్వ శాఖలలో ఖాళీల కోసం నా ప్రభుత్వం నోటిఫికేషన్లను జారీ చేస్తున్నది. క్రీడా కారులు అంతర్జాతీయ ఫోరమ్స్‌లో తమ ప్రతిభను నిరూపించుకునేందుకు ప్రోత్సాహాన్ని మరియు తగిన మౌలిక సదుపాయాల మద్ధతును పొందుతున్నారు. సామాజికంగా మరియు ఆర్థిక పరంగా అణగారిన వర్గాలలోని యువతకు ఎక్కువగా ఉపాధికల్పించడానికి మరియు సమగ్ర సంక్షేమాన్ని ఆశించడమే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యువజన విధానం లక్ష్యంగా ఉంది.

127. విద్యార్థులు మరియు నిరుద్యోగ యువత ప్రయోజనం కోసం పెద్ద ఎత్తున నైపుణ్యాల శిక్షణ మరియు ఉపాధి సదుపాయ కార్యకలాపాలను చేపట్టడమవుతున్నది. 2017-18 ఆర్థిక సంవత్సరంలో ఈ కార్యకలాపాల ద్వారా 6 లక్షల మంది జనాభా లబ్ధి పొందగా, 2018-19 ఆర్థిక సంవత్సరంలో 1 మిలియన్ లబ్ధిదారులకు చేరేటట్లుగా నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను పెంచేందుకు ప్రణాళికను రూపొందించడం జరిగింది. యువతను ఉద్యోగానికి సిద్ధంగా ఉండేటట్లు చేయడానికి కొత్త సాంకేతికతలో ఉద్యోగ నైపుణ్యాలు మరియు శిక్షణను కల్పించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా గుర్తించినట్టి సాంఘిక సంక్షేమ / గిరిజన సంక్షేమ పాఠశాలలు, డిగ్రీ మరియు ఇంజనీరింగ్ కళాశాలలో 1000 నైపుణ్యాభివృద్ధి కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుంది. పారిశ్రామిక సంబంధిత కోర్సులలో 1 లక్ష మంది విద్యార్థులకు శిక్షణ ఇచ్చే సామర్థ్యంతో జర్మన్ మేజర్ సీమన్స్ భాగస్వామ్యంతో ప్రస్తుత సంవత్సరంలోని విశిష్ట కేంద్రాలను మరియు 34 సాంకేతిక శిక్షణాభివృద్ధి సంస్థలను నిర్వహణలోకి తీసుకురావడమయింది.

128. సమిష్టి నైపుణ్య పర్యావరణ వ్యవస్థను పటిష్టపరచడం కోసం పరిశ్రమ సహకారంతో ఉపాధి అనుసంధానిత మార్కెట్ ఆధారిత స్వల్పకాలిక నైపుణ్యతా కోర్సులు, ఆధునిక మరియు అత్యంత గుణాత్మక నైపుణ్యాల శిక్షణా మౌలిక సదుపాయాలను కల్పించేందుకు అధిక ప్రాధాన్యతనివ్వడం జరిగింది. 2018-19 ఆర్థిక సంవత్సరంలో 20 గుర్తించబడినట్టి కీలక రంగాలలో అధిక డిమాండ్ ఉన్న ఉద్యోగాలలో కనీసం 2 లక్షల నిరుద్యోగ యువతకు శిక్షణ ఇచ్చేందుకు చర్యను ప్రారంభించడమయింది. 37000 మంది యువతకు ఉపాధిని కల్పించడం ద్వారా వారిని యజమానులకు పరిచయం చేస్తూ 220 జాబ్ డ్రైవ్‌లు మరియు మేళాలను నిర్వహించడం జరిగింది.

129. సమతుల్య, న్యాయోచిత మరియు వికేంద్రీకృత పారిశ్రామిక అభివృద్ధికి వీలుకల్పించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కట్టుబడి ఉంది. పరిశ్రమల విషయంలో, ఆటోమొబైల్, ఆహార ప్రాసెసింగ్ జౌళి మరియు స్పిన్నింగ్, సముద్ర ఉత్పత్తులు, ఎలక్ట్రానిక్స్, సిమెంటు మొదలగు రంగాలలో పెట్టుబడులను ఆంధ్రప్రదేశ్

ఆకర్షిస్తున్నందులకు నాకు ఆనందంగా ఉంది. విధాన రూపకల్పనలు, సింగిల్ డెస్క్ పోర్టల్, వంటి ఆన్‌లైన్ వ్యవస్థలు, పారిశ్రామిక మౌలిక సదుపాయాల అభివృద్ధి. అలాగే, చైనా, జపాన్, సింగపూర్, దక్షిణ కొరియా, యుఎఇ, యుకె, స్విట్జర్లాండ్ మొదలైనటువంటి వివిధ దేశాల వ్యాప్తంగా పెట్టుబడి ప్రోత్సాహక రోడ్డు షోలు వంటివి నిర్వహించుటకు ప్రభుత్వం మొదటి మూడున్నర సంవత్సరాలలో వివిధ చర్యలను చేపట్టడమయింది. వాటి ఫలితంగా రాష్ట్రంలో భారీ స్థాయిలో పెట్టుబడిదారులను ఆకర్షించడం జరిగింది.

130. రూ.13.54 లక్షల కోట్ల అంగీకరించిన పెట్టుబడి మరియు 31 లక్షల మందికి ఉపాధికల్పనతో 18 శాఖలలో 1,946 భారీ మరియు మెగా ప్రాజెక్టులను ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ పర్యవేక్షిస్తున్నది. వీటిలో రూ. 1.29 లక్షల కోట్ల అంగీకరించిన పెట్టుబడితో మరియు 2.64 లక్షల అంగీకరించిన ఉపాధికల్పనతో 531 ప్రాజెక్టులు కార్యకలాపాలను ప్రారంభించాయి. తదుపరి రూ.5.69 లక్షల కోట్ల అంగీకరించిన పెట్టుబడితో మరియు 11.1 లక్షల అంగీకరించిన ఉపాధికల్పనతో 1,143 ప్రాజెక్టులు తుది దశలలో ఉన్నాయి. ఇటీవల 2018, భాగస్వామ్య సదస్సు ముగింపులో రూ.4.39 లక్షల కోట్ల సంభావ్య పెట్టుబడితో మరియు 11 లక్షల సంభావ్య ఉపాధికల్పనతో మరొక 704 ఎంఓయులను ప్రభుత్వం కుదుర్చుకుంది. వీటిని గుర్తించడం కూడా జరుగుతుంది.

131. పారదర్శకంగా మరియు ప్రజలు వీక్షించేందుకు రూపొందించినటువంటి ఒక ఆన్‌లైన్ ఇన్వెస్ట్‌మెంట్ ట్రాకర్ ద్వారా ప్రాజెక్టులను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గుర్తిస్తుంది. ఉత్పత్తి ప్రారంభించిన కంపెనీల ఉద్యోగి వివరాలను గుర్తించేందుకై ఒక డ్రిల్ డౌన్ ఫెసిలిటీని కూడా ట్రాకర్ కల్పిస్తున్నది. రాష్ట్రంలో ఉత్పత్తిని ప్రారంభించిన ప్రముఖ కంపెనీలలో ఇసుజు మోటార్స్, పెప్సి, మోండెలెజ్, ఫాక్స్‌కాన్, బెర్జర్ పెయింట్స్, అరబిందో ఫార్మా, డా.రెడ్డీస్ లేబొరేటరీస్, సెల్కాన్, కాల్గేట్, పామోలివ్ మొదలగు వంటివి చేరి ఉన్నాయి. కియా మోటార్స్, గ్రీన్ ప్లై, ఏషియన్ పెయింట్స్, ఆర్ఐఎన్ఎల్ మొదలగు కంపెనీలతో పెట్టుబడులకై ఒక గట్టి అనుసంధానం ఉంది. అమలు తుది దశలలో ఉంది.

132. 3.09 లక్షల మందికి ఉపాధిని కల్పిస్తూ, రూ.11,779 కోట్ల పెట్టుబడితో ఎంఎస్ఎంఇ సెక్టార్‌లో 26,368 యూనిట్లను స్థాపించడమైనది. తదుపరి ఎంఎస్ఎంఇని ప్రోత్సహించడానికి ప్రత్యేక ఉద్దేశిత ఎంఎస్ఎంఇ కార్పొరేషన్‌ను స్థాపిస్తున్నది. దశలవారీగా 175 శాసనసభ నియోజకవర్గాలలో ప్లగ్ అండ్ ప్లే సదుపాయాలతో ఎంఎస్ఎంఇ పార్కులకు కూడా ప్రణాళికలను రూపొందించడమయింది.

133. డిఐపిపి మరియు ప్రపంచ బ్యాంకు నిర్వహించిన 2016 రాష్ట్రాల అంచనా ప్రకారం సులభతర వ్యాపార నిర్వహణలో దేశంలోనే ఆంధ్రప్రదేశ్ మొదటి స్థానంలో ఉంది. సింగిల్ డెస్క్ పోర్టల్ ద్వారా రాష్ట్రం లోపల పరిశ్రమలను నెలకొల్పడానికి 26,000 కు పైబడిన ఆమోదాలను ఇవ్వడమయింది. 2014, జూన్ నుండి, పారిశ్రామిక ప్రోత్సాహకాలకు 16,792 క్లెయింలకు గాను ప్రభుత్వం రూ.3,061.01 కోట్లను విడుదల చేసింది. ప్రజా సేవల బట్వాడా కోసం సమయపాలనను నిర్దేశిస్తూ 2017, ఆంధ్రప్రదేశ్ ప్రజా సేవా బట్వాడా హామీ చట్టాన్ని కూడా తీసుకురావడమయింది. ప్రస్తుతం, ఈ చట్టం క్రింద 22 శాఖలలో 74 సేవలను వర్తింపులోకి తీసుకొనిరావడమయింది. ప్రపంచవ్యాప్త ప్రమాణాలతో బెంచ్ మార్కింగ్ సంస్కరణలపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పనిచేస్తున్నది. అంతేగాక, తదుపరి వ్యాపార నేపథ్యాన్ని మెరుగుపరచడం కోసం తదుపరి వ్యాపార సంస్కరణలను చేపట్టడానికి లీ కేన్ యో స్కూల్ ఆఫ్ పబ్లిక్ పాలసీతో కలిసి పనిచేస్తున్నది.

134. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రెండు భారీ పారిశ్రామిక కారిడార్ ప్రాజెక్టులు, విశాఖపట్నం-చెన్నై పారిశ్రామిక కారిడార్ (విసిఐసి) మరియు చెన్నై-బెంగుళూరు పారిశ్రామిక కారిడార్ (సిబిఐసి) లను అమలు చేస్తున్నది. రోడ్లు, విద్యుత్తు, పారిశ్రామిక మౌలిక సదుపాయాలు మరియు నీటి సరఫరా వంటి వివిధ మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను ఆసియా అభివృద్ధి బ్యాంకు మద్ధతుతో విసిఐసి క్రింద చేపట్టడమయింది. రూ.1,862.69 కోట్ల వ్యయం గల ప్రాజెక్టులకు ఇప్పటికే టెండర్లను పిలవడమయింది. విసిఐసి క్రింద 4 అభివృద్ధి కేంద్రాలకు గాను 2 అభివృద్ధి కేంద్రాల బృహత్ ప్రణాళికను - విశాఖపట్నం మరియు శ్రీకాళహస్తి - ఏర్పేడులను త్వరలో పూర్తి చేయడమవుతుంది.

సిబిఐసి క్రింద, కృష్ణపట్నం అభివృద్ధి కేంద్ర అభివృద్ధి పనులను చేపట్టడమవుతున్నది. భావనాత్మక బృహత్ ప్రణాళికను ఆమోదించడమయింది. ప్రభుత్వం 2017, ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక కారిడార్ అభివృద్ధి అథారిటీ చట్టాన్ని చేసి, రాష్ట్రంలో ప్రణాళికాబద్ధ కారిడార్‌ల అభివృద్ధి జరిగేలా చూడటానికి త్వరలో అథారిటీని ఏర్పాటు చేస్తుంది.

135. కియో మోటార్స్ మరియు దాని అనుబంధ సంస్థలు, వెండార్స్ ద్వారా పెట్టుబడి అనంతపురము జిల్లాకు ఒక గేమ్ ఛేంజర్‌గా ఉంది. అధిక సంఖ్యలో ఆటో విడిభాగాల తయారీ, సౌకర్యాలు ఏర్పాటుతో ఇది ఒక పటిష్టవంతమైన ఆటోమొబైల్ కేంద్రంగా అభివృద్ధి చెందుతుంది. ఎలక్ట్రానిక్స్ తయారీ కోసం హబ్‌లుగా, క్లస్టర్లుగా చిత్తూరు జిల్లా, తిరుపతి మరియు శ్రీసిటీని అభివృద్ధి చేయడమవుతున్నది. విశాఖపట్టణాన్ని ఫార్మాస్యూటికల్స్, ఎయిరోస్పేస్ మరియు డిఫెన్స్ మరియు ఇంజనీరింగ్ ఉత్పత్తుల కోసం తయారీ హబ్‌గా అభివృద్ధి పర్చడంతోపాటుగా ఐటి, ఫింటెక్ హబ్‌గా అభివృద్ధి చేయడమవుతున్నది. జౌళి మరియు ఆహార ప్రాసెసింగ్ కోసం గుంటూరు మరియు కృష్ణా జిల్లాలు ఇప్పటికే పటిష్టవంతమైన హబ్‌లుగా ఉన్నాయి. కర్నూలులో ఒక అల్ట్రా మెగా ఫుడ్ పార్కును మరియు విజయనగరం (3), విశాఖపట్నం, ప్రకాశం, నెల్లూరు (2), చిత్తూరు (2), కడప మరియు అనంతపురములలో 6 మెగా మరియు 5 ఇంటిగ్రేటెడ్ ఫుడ్ పార్కులను మేము అభివృద్ధి చేస్తున్నాం.

**పర్యాటక మరియు సాంస్కృతిక - సంతోషం కోసం :**

136. పర్యాటకరంగంలో గుర్తింపు, విశ్వసనీయత అంశాలపరంగా రాష్ట్రానికి విభజన ప్రధాన సమస్య అయినప్పటికీ, పర్యాటక రంగంలో తన స్థానాన్ని తిరిగి పొంది, ఏకీకృతమయింది. ప్రస్తుతం రాష్ట్రం దేశీయ పర్యాటకుల రాకల పరంగా భారతదేశంలో మూడవ అతిపెద్ద రాష్ట్రంగా ఉంది. మార్క్యూ ఈవెంట్ల ద్వారా శక్తివంతమైన ప్రోత్సాహం ఆంధ్రప్రదేశ్‌కు డిస్కవరీ, నేషనల్ జియోగ్రాఫిక్ వంటి అంతర్జాతీయ మాధ్యమాలలో ప్రముఖ గమ్యస్థానంగా గుర్తింపును తీసుకొచ్చింది. ఆంధ్రప్రదేశ్‌లో ప్రతి ప్రాంతం దాని ఘనతను, సమృద్ధతను అందిస్తూ సరిపోల్చలేని పర్యాటక సామర్థ్యత, వైవిధ్యమైన పర్యావరణాన్ని కలిగివుంది.

137. 2017, సెప్టెంబరు 27వ తేదీన గౌరవ రాష్ట్రపతి ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సమగ్ర పర్యాటక అభివృద్ధి అవార్డు క్రింద ఉత్తమ రాష్ట్రంగా అవార్డు పొందింది. అంతర్జాతీయ స్థాయిలో ఐటిబి బెర్లిన్‌లో బెస్ట్ ఎమర్జింగ్ డెస్టినేషన్ అవార్డును ఆంధ్రప్రదేశ్‌కు ఇవ్వబడుతున్నది.

138. ప్రైవేటు పెట్టుబడి మరియు ప్రోత్సాహక చర్యలకు వీలుకల్పిస్తూ ఎకోటూరిజం, హెరిటేజ్ టూరిజం, బీచ్ టూరిజం, గ్రామీణ టూరిజం మరియు మౌలిక సదుపాయాలతో కొత్త పర్యాటక ప్రాజెక్టుల అభివృద్ధి కోసం నా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తున్నది. మొదటి, రెండవ భాగస్వామ్య సదస్సులలో కుదుర్చుకున్న అవగాహన ఒప్పందాలలో 51 శాతం వరకు ప్రారంభించడమయింది. రూ.4400 కోట్ల విలువ గల 49 ప్రాజెక్టులతో 3వ సదస్సుకు బ్రహ్మాండమైన స్పందన లభించింది.

139. ఉపాధికల్పనలో పర్యాటక రంగం యొక్క అంచనాలు మరియు ఆర్థిక వ్యవస్థకు తోడ్పాటు చాలా ఎక్కువగా ఉన్నాయి. నా ప్రభుత్వం ఈ కీలకమైన వనరును వినియోగించుకుంటుంది.

140. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ప్రవాస తెలుగువారు (ఎన్ఆర్‌టిలు) ఆంధ్రప్రదేశ్‌లో నివసిస్తున్న జనాభాలో సహజంగా విస్తరించి ఉన్నారు మరియు సంవత్సరాలుగా ప్రపంచ వ్యాప్తంగా ఉత్తమ ఫ్లాగ్ బేరర్లుగా ఉన్నారు. ప్రభుత్వం వారి సామర్థ్యాలను గుర్తిస్తూ, వారి సంక్షేమానికి కట్టుబడి ఉంది. ప్రవాస తెలుగు వారికి సంబంధించిన అన్ని అంశాలను పరిష్కరించేందుకు సమగ్ర వలసదారుల సంక్షేమం మరియు అభివృద్ధి విధానాన్ని తీసుకురావడమయింది. అవసరమైన మార్గదర్శకత్వాన్ని సమకూర్చేందుకు ఆంధ్రప్రదేశ్ వలసదారులకు సహాయం అందించేందుకు వలస వనరు కేంద్రం మరియు వలస ఆర్థిక పునరేకీకరణ కేంద్రాలను ఏర్పాటు చేయడమవుతున్నది. ఆంధ్రప్రదేశ్ వలసదారులు ముఖ్యంగా గల్ఫ్ దేశంలోని వలసదారులలో కొంతమంది ఎదుర్కొంటున్న ఇబ్బందులను నివారించడానికి ఎన్ఆర్‌టి హెల్ప్‌లైన్, ప్రవాసాంధ్ర భరోసా (బీమా) మరియు అత్యవసర సహాయ నిధి వంటి పథకాలు దీర్ఘకాలం కొనసాగుతాయి.

**బెంచ్ మార్కింగ్ మరియు పర్యవేక్షణ వ్యవస్థ - పాలన కోసం పర్యావరణ వ్యవస్థ :**

141. మా ప్రజల సంతోషం నా ప్రభుత్వానికి అతి ముఖ్యమైన లక్ష్యంగా ఉంది. ఐక్యరాజ్య సమితి స్థిరమైన అభివృద్ధి సొల్యూషన్స్ నెట్‌వర్క్‌ల వరల్డ్ హ్యాపినెస్ ఫ్రేం వర్క్ విధానాన్ని అనుసరిస్తూ, జిల్లా వారీగా మా ప్రజల సంతోషాన్ని మేము అంచనా వేశాం. ఇతర రాష్ట్రాలు మరియు దేశాలకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ పరిస్థితిని గుర్తించడానికి ప్రపంచ పోటీతత్వ ఇండెక్స్ మరియు అగ్రస్థానాల్లో ఒకదాన్ని చేరుకోవడానికి వ్యూహాలను రూపొందించడానికి ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ఇండెక్స్‌కు సంబంధించిన గ్లోబల్ బెంచ్ మార్క్‌లను కూడా మేము అనుసరించాం. నా ప్రభుత్వం యొక్క అన్ని ముఖ్యమైన అభివృద్ధి కార్యక్రమాలను రియల్ టైం అవుట్ కం మానిటరింగ్ సిస్టం (ఆర్‌టిఎంఎస్) ద్వారా రియల్ టైంలో పర్యవేక్షించడమవుతున్నది. ప్రజల సంతోషాన్ని మరియు సంక్షేమాన్ని కట్టుదిట్టం చేస్తూ రాష్ట్ర ప్రయత్నాలు నిబద్ధతతో ఉన్నత స్థాయికి చేరుకోవడానికి నా ప్రభుత్వం "హ్యాపీనెస్ కమీషన్"ను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది.

142. పార్టిసిపేటరీ మరియు డిజిటల్ ఫైనాన్షియల్ ఇన్‌క్లూజన్, రియల్ టైం పరిపాలన మరియు జివిఎ, కెపిఐ, సమాజ వికాసం మరియు కుటుంబ వికాసం అనే ఐదు అంశాలతో కూడిన ఒక సమగ్ర ఫ్రేం వర్క్‌ను అనుసరించడంలో మా ప్రయత్నాలు, లక్ష్యాలను సాధించడంలోనూ మరియు ప్రపంచ బెంచ్ మార్కులను నెలకొల్పడంలో విజయం సాధిస్తాయి.

143. సమర్థత, కార్యసాధకతను మెరుగుపరచడానికి మా ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలను స్వతంత్ర తృతీయ పక్ష మదింపు కోసం నా ప్రభుత్వం సింగపూర్‌లోని లీ కాన్ యో స్కూల్ ఆఫ్ పబ్లిక్ పాలసీ, యునిసెఫ్‌తోనూ ఒప్పందం కుదుర్చుకున్నది.

**శాంతి భద్రతలు - ఒక శాంతియుత సమాజం :**

144. నా ప్రభుత్వం పరిపాలన అధికారాలను చేపట్టిన దరిమిలా శాంతి భద్రతల క్రమానుగత మెరుగుదలపై శ్రద్ధ వహించింది. పోలీసింగ్ వ్యవస్థలోకి టెక్నాలజీని తీసుకురావడమయింది. పోలీసు పరిపాలనను క్రమబద్ధీకరించడమయింది. వామపక్ష తీవ్రవాదాన్ని పూర్తిగా అదుపులోకి తీసుకురావడమయింది. ఉగ్రవాద వ్యాప్తిని అరికట్టడమయింది మరియు రౌడీయిజాన్ని పూర్తిగా అదుపులోకి తీసుకురావడమయింది. ప్రజలు పనిచేసుకొంటూ శాంతియుతంగా జీవిస్తున్నారు. పోలీసులు కనపడకుండా, పోలిసింగ్ కనబడే విధంగా నా రాష్ట్రాన్ని ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దడానికి శాంతిభద్రతల యంత్రాంగాన్ని మరింతగా సంస్కరించాలనుకొంటున్నాం.

145. అగ్రిగోల్డ్ స్కామ్ అనేది అతిపెద్ద స్కామ్‌లు / పోంజి స్కామ్‌లలో ఒకటి. ఇందులో అగ్రి గోల్డ్ గ్రూప్ కంపెనీలు అధిక వడ్డీని వాగ్దానం చేయడం లేదా దానికి బదులుగా ఒక చిన్న భూమి ముక్కను రిజిస్టరు చేయడం ద్వారా ఆంధ్రప్రదేశ్‌తో కలుపుకొని వివిధ రాష్ట్రాలకు చెందిన సులభంగా నమ్మే ప్రజల నుండి భారీ ఎత్తున డిపాజిట్లను సేకరించాయి. నిందిత కంపెనీ డిపాజిట్‌దారునికి మొత్తాలను వాపసు చేయడం గానీ లేదా వాగ్దానం చేసిన విధంగా ప్లాట్లను రిజిస్టరు చేయడంగానీ చేయలేదు. రూ.3945 కోట్ల విలువ గల 19.43 లక్షల ఖాతాలలో 6380 కోట్ల విలువ గల 32.02 లక్షల ఖాతాలు ఆంధ్రప్రదేశ్‌కి చెందివున్నాయి. డాక్టర్ సుభాష్ చంద్రబోస్ ఫౌండేషన్ కంపెనీని స్వాధీనం చేసుకోవడానికి ఆసక్తిని చూపుతూ హైకోర్టు సమక్షంలో ఒక ఇంప్లీడ్ పిటీషన్‌ను దాఖలు చేసింది. ఇది పరిశీలనలో ఉంది. తాము డిపాజిట్ చేసిన నగదును వాపసు చేయనందున 136 మంది డిపాజిటర్లు / ఏజెంట్లు ఆత్మహత్య చేసుకోవడం లేదా తాము కష్టపడి సంపాదించిన నగదును కోల్పోయినందున ఒత్తిడి వల్లగానీ, మనోవేదన వల్ల గానీ చనిపోవడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అద్వితీయమైన చర్యను చేపట్టి బాధిత కుటుంబాల వారికి సహాయం చేసేందుకు పరిహారంగా మృతుల కుటుంబాల వారికి ఒక్కొక్కరికి రూ.5 లక్షల

మొత్తాన్ని మంజూరు చేయడమయింది. చనిపోయిన 100 మంది కుటుంబాలకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగారు 2018, మార్చి 1వ తేదీన ఒక్కొక్కరికి రూ.5 లక్షల చెక్కును అందజేశారు.

**అవార్డులు, ప్రశంసలు :**

146. నా ప్రభుత్వం, ఇటీవల కాలంలో జాతీయ / అంతర్జాతీయ ప్రాధాన్యతగల దాదాపు 38 అవార్డులను గెలుచుకుంది. ఈ సంవత్సరం ఆంధ్రప్రదేశ్ నుండి 9 ప్రాజెక్టులు ఎస్‌కెఓసిహెచ్ - ప్రతిభా అవార్డు కోసం ఎంపికయ్యాయి. ఇందులో 5 ప్రాజెక్టులు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, ఐటి విభాగాలకు చెందినవి. రాష్ట్రం 2015 నుండి గడిచిన 3 సంవత్సరాలుగా కేంద్ర ప్రభుత్వం పెట్రోలియం మంత్రిత్వ శాఖ బిఇఇ నుండి జాతీయ ఇంధన పరిరక్షణ అవార్డును నిరంతరాయంగా సాధిస్తూ హ్యాట్రిక్ రికార్డును నమోదు చేసింది. ప్రపంచ బ్యాంకు ఆంధ్రప్రదేశ్‌కు "ఇంధన సమర్థత అమలు సన్నద్ధత" లో దేశంలో మొదటి స్థానాన్ని ఇచ్చింది.

**ముగింపు - వృద్ధి గమనాన్ని సుస్థిరపరచడం :**

147. ఐదు కోట్ల ప్రజల రాష్ట్రంగా మనం, ప్రభుత్వం, ప్రైవేటు రంగం విభజన కష్టాలను అధిగమించడం ద్వారా మన రాష్ట్రాన్ని పునర్‌నిర్మించుకోవాలనే ఉమ్మడి లక్ష్యం కోసం కృషి చేయవలసి ఉంది. మన రాష్ట్రానికి సామర్థ్యాలుగా సంక్రమించిన విస్తారమైన సహజసిద్ధ వనరులు, తీరప్రాంతం, అధిక నైపుణ్యాలు గల సిబ్బందిని దేశంలోనే అగ్రభాగాన నిలపాలనే కలను సాకారం చేసుకోవడానికి మాత్రమే కాకుండా ఆసియా పసిఫిక్ ప్రాంతం పరిధిలోపు మరియు ఒక విశ్వకేంద్రంగా పరిగణించేందుకు శక్తివంతమైనదిగా తీర్చిదిద్దేందుకు వినియోగించుకోవలసి ఉన్నది. నా ప్రభుత్వం, సంతోషకర, సమ్మిళిత, వినూత్న సమాజంగా ఉండాలనే మన కలలను సాకారం చేసుకునేంత వరకు మరియు అభివృద్ధి ఫలాలు చిట్టచివరి వ్యక్తికి చేరేంతవరకు నిర్విరామంగా కృషి చేస్తుందని ఈ రాష్ట్ర ప్రజలకు పునరుద్ఘాటిస్తున్నాను.

**"జైహింద్"**

ముద్రణ కమీషనర్ గారిచే ఆంధ్రప్రదేశ్ శాసనసభ ముద్రణాలయం, అమరావతి నందు ముద్రించబడినది